



పిజి మహిళా హాస్టల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి రజని

లైసెన్సు అందదు..చలానా ఆగదు

- ఎనిమిది నెలలుగా ఆగిన వాహన లైసెన్సుల ముద్రణ
- చెప్పినా వినకుండా జరిమానా వేస్తున్న ట్రాఫిక్ పోలీసులు
- పెండింగ్ చలానాల వసూలుకూ విఫల యత్నాలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/క్రైం

"కర్నూలు నగరానికి చెందిన ఒక చిరుద్యోగి ద్విచక్రవాహన డ్రైవింగ్ లైసెన్సు పరీక్ష పూర్తి చేసుకోగా ఆయనకు గత ఏడాది డిసెంబర్ 15నే డ్రైవింగ్ లైసెన్సు మంజూరైంది. ఇప్పటి వరకూ లైసెన్సు అందలేదు. ఎనిమిది నెలలుగా లైసెన్సుల ముద్రణ ఆగిపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. పెండింగ్ చలానాలు, కొత్త చలానాల వసూలు కోసం రోడ్డెక్కిన పోలీసులు ఇటీవల ఆయనను ఆపారు. డ్రైవింగ్ లైసెన్సు మంజూరైందని చెప్పినా వినకుండా జరిమానా విధించారు"...ఇలా ఆయనొక్కరే కాదు చాలా మంది ఇలా జరిమానా కట్టాల్సి వస్తోంది...



కర్నూలు నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను ఆపుతున్న ట్రాఫిక్ పోలీసులు

మా రూటే సెపరేటు అన్నట్లుగా కర్నూలు ట్రాఫిక్ పోలీసులు వ్యవహరిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ పత్రాలు కూడా చెల్లుబాటు అవుతాయని, వాటికి జరిమానా విధించకూడదని అధికారులు చెబుతున్నా ట్రాఫిక్ పోలీసులు మాత్రం ఎంత చెప్పినా వినకుండా వాహనదారులకు జరిమానాలు విధిస్తున్నారు. పెండింగ్ చలానాల స్పెషల్ డ్రైవ్ పేరుతో ట్రాఫిక్ పోలీసులంతా రోడ్డుపైకి వచ్చేస్తున్నారు. అడుగడుగునా వాహనాలను ఆపుతూ చలానాలు ఏమైనా పెండింగ్ ఉన్నాయోమో అని చెక్ చేసి పంపుతున్నారు. పదే పదే ఆపుతుండటంతో కూడా వాహనదారుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఆన్‌లైన్‌లో వాహనాల జరిమానాల విధానాన్ని తీసుకొచ్చిన తరువాత కొద్ది మంది మాత్రమే చాలానాల మొత్తాన్ని కడుతున్నారు. చాలా మంది అలానే వదిలేస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి ఫొటో తీసి ఆన్‌లైన్‌లో జరిమానా వేసినా ఫలితం లేకుండా పోతోంది. పెండింగ్ చలానాలు భారీగా పేరుకుపోవడంతో పెండింగ్ చలానాల వసూలుకు నగరంలో ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ట్రాఫిక్ పోలీసులంతా రోడ్డు మీదకు వచ్చి వాహనాలను ఆపి పెండింగ్ చలానాలు ఏమైనా ఉన్నాయా? లేదా? అని చెక్ చేస్తున్నారు. పెండింగ్ చలానాలు లేని వాటిని మాత్రమే పంపుతున్నారు. చలానాలు పెండింగ్ ఉన్న వారి నుంచి ఆ మొత్తాన్ని ఆన్‌లైన్‌లో కట్టిస్తున్నారు. గతంలో కర్నూలు నగరంలో 57 మంది ట్రాఫిక్ పోలీసులు ఉండగా ఆ సంఖ్యను 113కు పెంచారు. 2021లో మొత్తం రూ.8.87 కోట్ల విలువైన చలానాలను ఆన్‌లైన్‌లో వేశారు. అయితే అందులో రూ.2.99 కోట్లు మాత్రమే వాహనదారులు చెల్లించారు. దాంతో ఈ ఏడాదిలో నాలుగు నెలలుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కర్నూలు నగరంలోని సి క్యాంప్ సెంటర్ నుంచి బళ్లారి చౌరస్తా వరకూ వెళ్లాలంటే రెండు, మూడు చోట్ల ట్రాఫిక్ పోలీసులు వాహనాన్ని ఆపుతున్నారు. పెండింగ్ చలానాలు ఉన్న వాహనదారులపై ఈ స్పెషల్ డ్రైవ్ ప్రభావం చూపుతున్నా చలానాలేవీ పెండింగ్ లేని వాహనదారులకు ఈ స్పెషల్ డ్రైవ్ తలనొప్పిగా మారింది. పదే పదే ఆపుతుండటంతో తమ సమయం వృథా అవుతోందని వాహనదారుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. తమను ఆపడం వల్ల ప్రభుత్వానికి ఒక్క రుపాయి కూడా ఆదాయం రాదని, తమను పదే పదే విసిగించడం తగదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలా కర్నూలు పోలీసులు 2022 ఏడాది మొత్తంలో రూ.7.05 కోట్ల విలువైన చలానాలను వాహనదారుల నుంచి వసూలు చేశారు. దాంతో పాటు కొత్తగా రూ.7.17 కోట్లు చలానాల రూపంలో ఫైన్ వేశారు. కొత్త జరిమానాల వేటలోనూ ట్రాఫిక్ పోలీసులు ముందుకు వెళుతున్నారు. ముద్రణ, సరఫరా లేక డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్ కార్డులు వాహనదారులకు చేరలేదు. ఆన్‌లైన్ కాపీని చూపించినా ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు విధించడం పట్ల వాహనదారుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది.

జరిమానా విధించడానికి లేదు



వాహనదారులకు సంబంధించి డ్రైవింగ్ లైసెన్సుల ముద్రణ, సరఫరా 8 నెలలుగా ఆగిపోయింది. వాహన రిజిస్ట్రేషన్ కార్డులు 15 నెలలుగా సరఫరా కాలేదు. తొందరలోనే వచ్చే అవకాశం ఉంది. వచ్చిన వెంటనే వాహనదారులకు చేరవేసేందుకు చర్యలు తీసుకుంటాం. వాహనదారుల పత్రాలు ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్ కూడా చెల్లుబాటవుతుంది. వాటికి చూపించిన తరువాత జరిమానా విధించడానికి లేదు.

- రమేష్, ఆర్‌టిఒ కర్నూలు.

జిజిహెచ్‌లో న్యూ డయాగ్నోస్టిక్ బ్లాక్

- పిజి మహిళా హాస్టల్ సముదాయం ప్రారంభం
- ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ఆర్థిక మంత్రి బుగ్గన హాజరు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రూ.12.90 కోట్లతో నిర్మించిన న్యూ డయాగ్నోస్టిక్ బ్లాక్‌ను, మెడికల్ కాలేజ్ లో రూ.4.50 కోట్లతో నిర్మించిన మహిళా పిజి.హాస్టల్ భవనాలను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డితో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని గురువారం ప్రారంభించారు. కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు శాసనసభ్యులు హఫీజ్‌ఖాన్, ఎపిఎంఎస్‌ఐడిసి ఎండి డి.మురళీధర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నారవు రెడ్డి మౌర్య, ఎడిఎంఇ సత్య వరప్రసాద్, ఎపిఎంఎస్‌ఐడిసి ఎస్ఇ కష్ణారెడ్డి, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.నరేంద్ర నాథ్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సుధాకర్, డి ఎం హెచ్ ఓ డాక్టర్. రామ గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన న్యూ డయోగ్నస్టిక్ బ్లాక్‌లో అల్ట్రా సౌండ్ గామ 3 రూములు, ఎక్స్రేరే కు, రేడియాలజీ హెచ్ఒడిలకు సంబంధించిన రూంలు, సిటీ స్కానింగ్ సంబంధించిన రూంలు, స్టాఫ్ రూంలు, డేకేర్ వార్డులు, స్పెషల్‌ల్యాబ్‌లు తదితర నూతనంగా నిర్మించబడిన గదులను పరిశీలిస్తూ అందుకు సంబంధించిన వివరాలను వైద్య అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ బ్లాక్‌ను సరైన రీతిలో మేటేన్ చేసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. మెడికల్ కాలేజ్‌లో రూ.4.50 కోట్లతో నిర్మించిన మహిళా పిజి.హాస్టల్ భవనంలో అన్ని వసతులతో కూడిన 32 గదులను, డైనింగ్‌హాల్ ను కిచెన్‌రూమ్ ను, కామన్‌హాల్ ను విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం నూతన భవనాన్ని మంత్రులు పరిశీలించారు. ఎపిఎంఎస్‌ఐడిసి ఇఇ రాజగోపాల్ రెడ్డి, కర్నూలు మెడికల్ కాలేజ్ ఎడి అనిల్ కుమార్ రెడ్డి, డిఐఒ ప్రవీణ్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ , వైస్ ప్రిన్సిపల్ సాయి సుధీర్, నగర కార్పొరేటర్లు కైఫా పద్మలతా రెడ్డి, విజయలక్ష్మి, హర్ష ఫర్విన్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ అవకతవకలపై
విచారణ చేపట్టాలి

- జిజిహెచ్‌లో రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలి
- వైద్య శాఖ మంత్రికి సిపిఎం వినతి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఆరోగ్యశ్రీ నిధుల్లో జరుగుతున్న అవకతవకలు, కోవిడ్ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలని, కర్నూలు జిజిహెచ్‌లో రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనికి సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, నగర కార్యదర్శి టి.రాముడు గురువారం వినతిపత్రం సమర్పించారు. జిజిహెచ్‌లో రోగులకు మరుగుదొడ్లు సక్రమంగా లేవని, స్ట్రెచర్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేవని తెలిపారు. సిబ్బంది, వార్డు బాయ్‌ల కొరత చాలా ఎక్కువ ఉందని తెలిపారు. అన్ని వార్డులకు వార్డుబాయ్‌లు ఉండేలా కొత్త వార్డుబాయ్ ను నియమించాలని, అన్ని వార్డులో స్ట్రెచ్చర్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. న్యూరో సర్జికల్ వార్డులో పేషంట్లను వరండాలో పెడుతునన్నారని, దోమలను, చలికి బాధలు అనుభవిస్తూ ఎందుకైనా వచ్చామా అని పేషంట్లు తమ బాధలను వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నత్తనడకన సాగుతున్న క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధికి సరిపడ నిధులను ప్రభుత్వం నుండి రాబట్టాలని, అన్ని రకాల జబ్బులకు మందులు ఉచితంగా ఇవ్వాలని, అన్నిరకాల టెస్టులు, స్కానింగ్ ఆసుపత్రిలోనే ఉచితంగా చేయాలని కోరారు. గుండె చికిత్సకు ఉపయోగపడే క్యాథ్ ల్యాబ్ మిషన్ వెంటనే కొనుగోలు చేయాలని, ఆసుపత్రిలో ఉన్న ఎక్స్ రే మిషన్లు వెంటనే రిపేర్ చేయాలని, లేకుంటే కొత్తవి కొనుగోలు చేయాలని విన్నవించారు. పాడైపోయిన వార్డుల్లో ఫ్లోరింగ్, మరుగుదొడ్లు మరమ్మతు చేయాంచాలని, ఆసుపత్రిలో పనిచేస్తున్న స్కావెంజర్స్, సెక్యురిటీగార్డ్స్, వార్డుబాయ్ జీతాలు పెంచాలని, తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అడుగడుగునా ఘన స్వాగతం

- కల్లూరు మండలంలో యువగళం
- మహిళలు హారతులు...యువత కేరింతలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 89వరోజు పాణ్యం అసెంబ్లీ నియోజవర్గం కల్లూరు మండలంలో సాగింది. పాదయాత్ర పొడవునా అడుగడుగునా మహిళలు నీరాజనాలు పడుతూ లోకేష్‌కు స్వాగతం పలికారు. లోకేష్‌ను చూసేందుకు రోడ్ల వెంట మహిళలు, వృద్ధులు, యువకులు వేచి చూశారు. యువకులు బాణాసంచా కాలుస్తూ కేరింతలు కొడుతూ నినాదాలు చేశారు. రేమడూరు విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన పాదయాత్ర... పుసులూరు, బొల్లవరం, బస్తిపాడు, చినకొట్టాల మీదుగా పెదకొట్టాలకు చేరుకుంది. వాల్మీకి బోయలు, ఎస్సీలు, ఆయా గ్రామాల ప్రజలు లోకేష్‌ను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. బొల్లవరంలో మహిళలతో ముఖాముఖి సమావేశమై వారి సాధకబాధకలు విన్నారు. బొల్లవరం శివార్లలో పత్తిచేలోకి దిగిన లోకేష్ అక్కడ మహిళారైతును కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండెకరాల కౌలుకు తీసుకొని పత్తిపంట వేశామని, నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉందని, పంట చేతికొచ్చేవరకు నమ్మకం లేదని, కూలీఖర్చులు, పురుగుమందుల ధరలు విపరీతంగా పెరిగాయని, గతఏడాది మొక్కజొన్న వేస్తే నష్టం వచ్చిందని మహిళారైతు మల్లేశ్వరి తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించేలా చర్యలు తీసుకుంటామని, చంద్రన్న ప్రభుత్వం రైతులు, కౌలురౌతులకు అండగా నిలుస్తుందని లోకేష్ హామీ ఇచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న లోకేష్

అరక దున్నుతూ రైతన్న కష్టాలు తెలుసుకున్న లోకేష్

బొల్లవరం శివారులో చంటిబిడ్డను కాడిమధ్య ఉయ్యాలలో వేసి, సేద్యం చేస్తున్న రైతును యువనేత లోకేష్ కలిశారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ అరక దున్నుతూ రైతన్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రైతు మౌలాలి మాట్లాడుతూ... 3ఎకరాలు కౌలుకు తీసుకొని గతంలో మొక్కజొన్న వేశానని, రూ.80వేలు పెట్టుబడి అయితే, వచ్చిన పంట పెట్టుబడికి సరిపోయిందని, మూడెకరాలకు రూ.60వేలు చేతిడబ్బులు కట్టానని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కౌలురైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చట్టం తెస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. గురువారం మొత్తంగా 11.9 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగింది. పాదయాత్రలో టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, పాణ్యం నియోజకవర్గ ఇంఛార్జి గౌరు చరితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిసి.జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఆహార కమిషన్ మాజీ సభ్యులు గుడిసె కృష్ణమ్మ, నంద్యాల జిల్లా టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు పార్వతమ్మ పాల్గొన్నారు.

ఆర్థిక మంత్రిని కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని గురువారం కర్నూలు, బి. క్యాంపు లోని పోలీసు అతిథి గహంలో జిల్లా ఎస్‌పి జి.కృష ్ణకాంత్ మర్యాద పూర్వకంగా కలిశారు. శాంతి భద్రతలు ఇతర సమస్యల పై ఇరువురు కాసేపు చర్చించారు.

నేటి నుండి బిపిఇడి , ఎంపిఇడి సెమిస్టర్ పరీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో డిపిఇడి, బిపిఇడి, ఎంపిఇడి ప్రథమ సెమిస్టర్ పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయని పరీక్షల విభాగం డీన్ విశ్వనాథరెడ్డి గురువారం వెల్లడించారు. ఈ పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 193 మంది సప్లమెంటరీ విద్యార్థులు 35 మంది హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. ఈనెల తొమ్మిదో తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు.



మాట్లాడుతున్న పిడి అమర్‌నాథ్‌రెడ్డి

ఉపాధి కూలీలకు సగటు వేతనం అందాలి

-పిడి అమర్‌నాథ్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు సగటు వేతనం రూ .232 అందేలా చూడాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం తన చాంబర్లో ఆయన ఉపాధి హామీ పథకం అమలు తీరు తదితర అంశాలపై ఎపిడిలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు కూలీల సంఖ్య పెంచాలని ఆదేశించారు. ఇంకా పనులు తక్కువ జరుగుతున్న ప్రాంతాల్లో ఎక్కువ మంది కూలీలకు పనులు కల్పించేలా ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కార్యక్రమంపై కూడా దృష్టి సారించా లన్నారు. ఉపాధి అనుసంధానం కింద జరుగుతున్న పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అడిషనల్ పీడీలు సలీంబాష, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నిధుల గోల్ మాల్ పై విచారణ

-సిడిసి డీన్ ఎస్తేరు రాణి సస్పెండ్
-పదిమంది నకిలీ ఉద్యోగులపై చర్యలు
-ఆర్ యు పాలకమండలిలో నిర్ణయం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీలో రూ.64 లక్షల నిధుల గోల్ మాల్‌పై సిఐడి విచారణకు చేపట్టాలని వర్సిటీ పాలకమండలి నిర్ణయించింది. ఈ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన సిడిసిడీన్ ఎస్తేరురాణి పై సస్పెన్షన్ వేటు వేయాలని నిర్ణయించింది. ఈ మేరకు గురువారం రాయలసీమ యూనివర్సిటీ పాలకమండలి అత్యవసర సమావేశాన్ని నిర్వమించింది. విజయవాడలో రాష్ట్ర ఉన్నత విద్యా ముఖ్య కార్యదర్శి శ్యామలరావు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ చంద్రారెడ్డి వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆనందరావు అక్కడినుండే పాల్గొన్నారు. వర్సిటీలోనే సమావేశ భవనం నుండి ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రార్ సుందరానందపుచ్చా, రెక్టార్ సివి కృష్ణారెడ్డి ప్రిన్సిపల్స్ ,పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ పరిధిలో ఇటీవల చోటు చేసుకున్న నిధుల అక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎస్తేరు రాణి వర్సిటీకి సంబంధించిన నిధులను సొంత బ్యాంకు ఖాతాకు మళ్లించడమే కాకుండా ఇతరుల ఖాతాలకు కూడా మళ్లించినట్లు విచారణలో బట్టబయలు కావడంతో వెంటనే ఆమెపై చర్యలకు పాలకమండలి నిర్ణయించింది. ఈ అవినీతి అక్రమాలపై సిఐడి ద్వారా విచారణ చేయించాలని కోరింది. ఇప్పటికే వర్సిటీలో అనేకమంది నకిలీ ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగాలు పొందినట్లు సిఐడి విచారణ కొనసాగుతుంది. మరో 10 మంది కూడా నకిలీ ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగాలు పొందినట్లు పాలకమండలి దృష్టికి రావడంతో దీనిపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పదిమందిపై కూడా కేసులను నమోదు చేసి వెంటనే వారిని విధుల నుండి తప్పించాలని తీర్మానించారు. ఈ అత్యవసర సమావేశంలో అవినీతి అక్రమాలపై చర్చ జరగడంతో వర్సిటీలో పెద్ద ఎత్తున చర్చనియాంశమైంది. ఇప్పుడు వర్సిటీ ఉన్నతాధికారులు భయంతో బిక్కు బిక్కుమంటున్నారు. వర్సిటీలో చోటుచేసుకుంటున్న అక్రమాలపై మరింత సుదీర్ఘ విచారణ చేపట్టాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారు : టిజి. భరత్

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

కర్నూలు వార్డుల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి టిజి భరత్ అన్నారు. గురువారం 9వ వార్డు పరిధిలోని తెలుగుగేరి, కవాడి వీధిలో ఆయన పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి వెళ్లి మహిళలు, వృద్ధులు, యువతతో మాట్లాడుతూ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారని తెలిపారు. పెన్షన్లు తొలగించారని, డ్రైనేజీకంపు కొడుతుందని, తాగునీరు కలుషితం అవుతుందని, విద్యుత్ వైర్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు టిజి భరత్ దృష్టికి తెచ్చారు. టిజి. భరత్ మాట్లాడుతూ కర్నూలులోని చాలా వార్డుల్లో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సమస్యలన్నీ పరిష్కరించేందుకు కషి చేస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తనను కర్నూలు ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

లోకేష్‌కు విస్తృత ప్రజాదరణ

టిడిపి యువనాయకుడు బి.దస్తగిరి



ప్రజాశక్తి- కర్నూలు క్రైం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ప్రజా నాయకుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యతను నెరవేర్చేదిశగా అడుగులు వేస్తున్నారని కర్నూలు టిడిపి యువనాయకులు బొగ్గుల దస్తగిరి అన్నారు. యువగళం సందర్భంగా జిల్లాలో నారాలోకేష్ పాదయాత్ర సాగుతున్న నేపథ్యంలో ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. జిల్లాలో యువగళం యాత్ర విజయవంతంగా ముందుకు సాగుతూ వస్తోందని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. టిడిపి మహావృక్షమని అన్నారు. దీన్ని ఎవరూ పెకలించలేరన్నారు. ప్రభుత్వం సంక్షేమపథకాల పేరుతో వంచిస్తోందని చెప్పారు. ఒకచేత్తో పథకాల పేరుతో డబ్బులు పంచుతూ మరో చేత్తో పన్నులు, వివిధ చార్జీల పేరుతో లాగేసుకుంటోందన్నారు. చంద్రబాబు నాయుడు ముందుచూపున్న నాయకుడన్నారు. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే ఆయన, తనయుడు లోకేష్ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ప్రజలతో అంకితమై ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేసేవాడే నిజమైన నాయకుడని అన్నారు. దళితులపై హత్యలు, దాడులకు పాల్పడుతోందన్నారు. ప్రశ్నించే వారిగొంతు నొక్కుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంపాలు చేస్తోందన్నారు. టిడిపి నేత ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి శక్తివంచన లేకుండా నిత్యం ప్రజల మనిషిగా సేవచేస్తున్నారన్నారు. ఆయన నాయకత్వంలో టిడిపి ఎదుగుదలకు సైనికులుగా పనిచేస్తామని చెప్పారు. కోడు మూరు నియోజక వర్గంలో తాగుసాగునీటి సమస్యలతో కొట్టు మిట్టాడుతోందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే సంపూర్ణంగా పరిష్కరించే విశ్వాసం తమకుందన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ఫ్యాన్ గాలి వీస్తే కోడుమూరు నియోజక వర్గంలో మాత్రం టిడిపి సైకిల్ అత్యంత వేగంగా విజయం వైపు దూసుకెళ్లిందన్నారు. ఇది ఇక్కడ విష్ణువర్ధన్‌రెడ్డికి ఉన్న చరిస్మా అన్నారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రజలు సూటిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తేల్చి చెప్పారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి పతనం తప్పదన్నారు.



సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

మైనారిటీ విద్యార్థులకు డ్రోన్ పైలెట్ ప్లేస్మెంట్స్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు ఉస్మానియా కళాశాలలోని రీజనల్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్‌మైనారిటీస్ (ఆర్‌సిఇడిఎం) వారి ఆధ్వర్యంతో మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా 45 రోజుల పాటు సాగిన డ్రోన్ పైలెట్ శిక్షణకు 44 మంది విద్యార్థులు హాజరయ్యారు. శిక్షణ ముగిసిన అనంతరం విద్యార్థులకు ప్లేస్మెంట్స్ నిర్వహించారు. సెంటురియన్ యూనివర్సిటీకీ, గ్రీన్ కో కంపెనీకి 30 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ప్లేస్‌మెంట్ లెటర్లను, సర్టిఫికెట్స్‌ను కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ అందజేశారు. ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ... మైనారిటీ విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించి నందుకు సిఎం వైఎస్. జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భావి తరాల భవిష్యత్తుకోసం ఈ ప్రభుత్వం మైనారిటీలకు ఎంతో తోడ్పడు తుందని తెలిపారు. ఈ సంస్థ ఆర్‌సిఇ డిఎం డిప్యూటీ డైరక్టర్ సయ్యద్ సమీవుద్దిన్ ముజమ్మిల్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించేందుకు ఎంతో కృషి చేసిన సిఎంకు, డిప్యూటీ సీఎం, మైనారిటీస్ వెల్ఫేర్ మినిస్టర్ అంజాద్ బాషకు , మైనారటీస్ వెల్ఫేర్ ప్రిన్సపల్ సెక్రెటరీ ఎఎండి ఇంతియాజ్‌కు ,ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్‌కు, ఆర్ ఇడిఎం డైరక్టర్ మస్తాన్ వలికి కృతజ్ఞతలు తెలిపారు.



స్టాకును పరిశీలిస్తున్న ఎఒ తదితరులు

ముందస్తు సాగుకు ఎరువులు సిద్ధం : ఎఒ

ప్రజాశక్తి- సి బెళగల్ : ఈ ఏడాది ఖరీఫ్‌కు ముంద స్తుగా కురుస్తున్న వర్షాల కారణంగా సాగుకు అవసరమైన ఎరువులు సిద్ధంగా ఉన్నాయని ఎఒ మల్లేష్ కుమార్ అన్నారు. గురువారం బురాన్ దొడ్డి రైతు భరోసా కేంద్రంలో సిద్ధంగా ఉంచిన ఎరువుల స్టాకును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇప్పటికే కురుస్తున్న వర్షాలకు రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యారన్నారు. ఆయా పంటల సాగుకు సిద్ధమవుతున్నారని అన్నారు. అన్నిరకాల ఎరువులను రైతు భరోసా కేంద్రాలలో సిద్ధం చేశామని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

'ఉపాధి' రక్షణకు ఉద్యమం

- వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్

ప్రజాశక్తి - దేవనకొండ



సమావేశంలో మాట్లాడుతున్న వీర శేఖర్

గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఆసరాగా ఉన్న, పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని, దీనికి వ్యతిరేకంగా కూలీలు ఐక్యంగా ఉద్యమించాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్ కోరారు. గురువారం వ్యకాస మండల అధ్యక్షులు నాగేశ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశేఖర్, వ్యకాస మండల కార్యదర్శి మహబూబ్ బాషా మాట్లాడారు. సాంకేతిక సమస్యలు, రెండు పూటలా హాజరు, వారాల తరబడి పెండింగ్ బిల్లుల వల్ల కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం, రోజురోజుకూ కేంద్ర బడ్జెట్‌లో నిధుల కుదింపును నిరసిస్తూ ఉద్యమించాలని కోరారు. ఈ నేపథ్యంలో వ్యకాస ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి చేపడుతున్నట్లు తెలిపారు. వ్యకాస మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ బాషా, పెద్దయ్య, లక్ష్మన్న, రాముడు, రంగన్న, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

ఎల్లార్తిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - హోళగుంద



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మండలంలోని ఎల్లార్తి గ్రామ సచివాలయంలో ఎస్ఎస్‌వి మధు ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహింహించారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచి కురువ చాముండేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ నేత ఎస్‌కె.గిరి మాట్లాడారు. ఎల్లార్తి గ్రామ పేదలకు ఉచిత వైద్య శిబిరం ద్వారా కంటి పరీక్షలు, ఈసీజీ, కీళ్ల నొప్పులకు, షుగర్ పరీక్షలకు, అన్ని రోగులకు పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. గ్రామానికి వచ్చి వైద్య సేవలు చేయడం అభినందనీయమని చెప్పారు. మధు ఆస్పత్రి వారికి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ మానస, నీలోఫర్, శివ రామ్, హెల్త్ అసిస్టెంట్ మంగమ్మ, నిరాజ్, సునీల్ కుమార్, పాల రాజు పాల్గొన్నారు.

పిక్ ప్యాకెట్ దొంగలు అరెస్టు

- రూ.4 లక్షలు స్వాధీనం - త్రీ టౌన్ సిఐ శ్రీరామ్

ప్రజాశక్తి - ఆదోని



వివరాలు వెల్లడిస్తున్న త్రీటౌన్ సిఐ శ్రీరామ్

యువగళం పాద యాత్రలో పిక్ ప్యాకెట్‌కు పాల్పడిన వారిని అరెస్ట్ చేసి సొమ్ము రికవరీ చేశామని ఆదోని త్రీటౌన్ సిఐ శ్రీరామ్ తెలిపారు. గురువారం రాత్రి పోలీసు స్టేషన్‌లో 9 మంది పిక్ ప్యాకెట్ దొంగలను, రూ.4 లక్షల నగదును మీడియా ముందు ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువగళం పాదయాత్ర కర్నూలు జిల్లాలో ప్రవేశించిన నాటి నుంచి గుంపులో చాలామంది నగదు పోగొట్టుకున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. ఆస్పరి, హోళగుంద, కోసిగి ప్రాంతాలకు చెందిన తొమ్మిది మంది ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో భాగంగా అనంతపురానికి చెందిన 9 మంది పిక్ పాకెట్ దొంగలను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.4 లక్షలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఫిర్యాదులో భాగంగా బాధితులకు నగదు త్వరలోనే అందజేస్తామని తెలిపారు.

పింఛను ఇప్పించండి..

- సబ్ కలెక్టర్ ముందు వృద్ధురాలి ఆవేదన

ప్రజాశక్తి - మంత్రాలయం



సబ్ కలెక్టర్‌తో మాట్లాడుతున్న వృద్ధురాలు

తనకు పింఛను ఇప్పించాలని ఓ వృద్ధురాలు సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు విన్నవించారు. గురువారం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై హైకోర్టు జడ్జి శ్యాంసుందర్ వచ్చిన సందర్భంగా సబ్ కలెక్టర్ మంత్రాలయం చేరుకున్నారు. దర్శనానంతరం శ్రీమఠం బయటకు వచ్చిన ఆయనను జంగం పార్వతమ్మ తనకు పింఛను రావడం లేదని వాపోయారు. స్పందించిన ఆయన తహశీల్దార్ చంద్రశేఖర్, విఆర్‌ఒ పవన్ కుమార్‌ను ఆమె వివరాలు తెలుసుకొని వెంటనే పింఛను ఎందుకు రావడం లేదో తెలుకొని తనకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఆమె స్వగ్రామం కరివేముల అని, ఆమె భర్త పేరు చంద్రయ్య స్వామి అని, పుట్టినిల్లు కావడంతో ఇక్కడే భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.

సిఐపై సస్పెన్షన్ ఎత్తివేత...

- మళ్లీ సిఐగా విక్రమ్ సింహ

ప్రజాశక్తి - ఆదోని

అవినీతి అభియోగాలపై సస్పెన్షన్‌కు గురైన ఆదోని వన్ టౌన్ సిఐ విక్రమ్ సింహ తిరిగి అదే స్టేషన్‌లోనే బాధ్యతలు స్వీకరించారు. 2021లో కర్నూలు తాలూకా పోలీసు స్టేషన్‌లో సిఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో సెబ్ దాడుల్లో పట్టుబడిన 105 కిలోల వెండిని తన తర్వాత బాధ్యతలు స్వీకరించిన అధికారికి రాతపూర్వకంగా అప్పగించడంలో నిర్లక్ష్యం వహించారని అభియోగాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ ఉన్నతాధికారులు ఇటీవలే సిఐ విక్రమ్ సింహను సస్పెన్షన్ చేసింది. శాఖ పరమైన



బాధ్యతలు తీసుకున్న సిఐ విక్రమ్ సింహ

విచారణ అనంతరం విక్రమ్ సింహపై వచ్చిన అభియోగాల్లో నిజం లేదని విచారణలో తేలింది. పోలీసు శాఖ అతనిపై వేసిన సస్పెన్షన్‌ను ఎత్తి వేస్తూ తిరిగి వన్ టౌన్‌కే సిఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 105 కిలోల వెండి పోలీసు స్టేషన్ నుంచి దొంగిలించిన మహిళ హెడ్ కానిస్టేబుల్ అమరావతితో పాటు కానిస్టేబుల్, ఇద్దరు వ్యక్తుల నుంచి దొంగలించబడిన వెండిని అప్పటి ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ స్వాధీనం చేసుకుని నిందితులను జైలుకు పంపిన విషయం తెలిసిందే. జిల్లాలో మంచి పేరు సంపాదించుకున్న విక్రమ్ సింహపై వేసిన సస్పెన్షన్ ఎత్తి వేస్తూ తిరిగి అదే స్టేషన్‌కు పోస్టింగ్ ఇవ్వడం పట్ల పలువురు ప్రముఖులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం తరపున విక్రమ్ సింహ ఉత్తమ పోలీసు సేవా పతకం కూడా అందుకున్నారు. ఈ సందర్భంలోనే ఆయన సస్పెన్షన్ కావడంతో ఆయన అసహనానికి గురయ్యారు. విచారణలో క్లీన్ చీట్‌గా బయటపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలీసు స్టేషన్‌లో పోలీసుల సహకారంతో శాంతిభద్రతలు కాపాడతామని, బాధితులకు అండగా ఉంటామని సిఐ విక్రమ్ సింహ తెలిపారు.

రాఘవేంద్రుని సన్నిధిలో హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని ఎపి హైకోర్టు జడ్జి శ్యాంసుందర్ సతీ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయనకు శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి, సహాయక పిఆర్‌ఒ హొన్నొళ్లి వ్యాసరాజాచార్, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, తహశీల్దార్ చంద్రశేఖర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం శ్రీమఠం దివాన్ సుధీంద్రాచార్ శేష వస్త్రం, ఫల మంత్రాక్షతలు మెమొంటోతో అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో సిబ్బందితో భద్రత కల్పించారు. విఆర్‌ఒలు భీమనగౌడు, భీమయ్య, పవన్ కుమార్, విఆర్ఎ నరసయ్య ఉన్నారు.

హోళగుంద నుంచి కర్నూలుకు బస్సు సర్వీసు నడపాలి

- ఆర్ఎంకు వైసిపి నాయకుల వినతి

ప్రజాశక్తి - హోళగుంద

హోళగుంద నుంచి వయా ఎల్లార్తి, పత్తికొండ, కర్నూలు వరకు కొత్త బస్సు నడపాలని వైసిపి నాయకులు కోరారు. గురువారం ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ రామం, ఆదోని డిపో మేనేజర్ మహ్మద్ రఫీ హోళగుందకు వచ్చారు. వైసిపి సీనియర్ నాయకులు సింధూరం హనుమప్ప, ఎంపిటిసి శివన్న, సర్పంచి డిఎస్.ఏసానుల్లా, గ్రామ పెద్దలు మరిబసప్ప, గోపాల్ రెడ్డి, నాగ వీరప్ప, రంగన్న, చక్రపాణిలు వారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నందికొట్కూరు బస్సు డిపో గత 40 ఏళ్ల నుంచి హోళగుందకు సర్వీస్ అందించిందని తెలిపారు. అనివార్య కారణాలతో బస్సును అధికారులు రద్దు చేయడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. నందికొట్కూరు బస్సు స్థానంలో మధ్యాహ్నం పూట, రాత్రి బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. హోళగుంద నుంచి కర్నూలుకు బస్సుల్లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కొత్త బస్సు నడపాలని కోరారు. అనంతరం రీజనల్ మేనేజర్ రామం మాట్లాడారు. కడపలోని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కొత్త బస్సు నడపడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే మధ్యాహ్నం పూట కొత్త బస్సు నడుపుతున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉరుకుందలో వైభవంగా సుదర్శన హోమం

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో నరసింహ స్వామి జయంతి సందర్భంగా గురువారం సుదర్శన హోమం వైభవంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ ఛైర్మన్ నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో దేవాలయ అధికారులు, ఆలయ ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి, వేద పండితులు, అర్చకులు సుదర్శన హోమం నిర్వహించారు. స్వామివారికి ఏకశిలా సంప్రోక్షణ, అష్టోత్తర కలశ, క్షీరాభిషేకం పంచామృతాభిషేకం, బిందెసేవ, సుప్రభాత సేవ, వేద పఠనం, విశేష పూజలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్య వచనం, ప్రధాన కలశాలతోపాటు అత్యంత ప్రతిష్టాత్మకమైన మహా సుదర్శన హోమాన్ని వేద పండితులు చేపట్టారు. పర్యవేక్షకులు వెంకటేష్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు

- వ్యవసాయ సహాయ సంచాలకులు ఖాద్రి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ సహాయ సంచాలకులు ఖాద్రి హెచ్చరించారు. గురువారం త్రివేణి ఆగ్రో ఏజెన్సీ ఎంటర్‌ప్రైజెస్, ఇతర దుకాణాన్ని ఖాద్రి, ఎఒ మహేశ్వర్ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 1,67,629 పత్తి విత్తనాల ప్యాకెట్లు, 1424 కిలోల మిరప విత్తనాలు వచ్చాయని తెలిపారు. దుకాణదారులు ఎంఆర్‌పి ధర కంటే ఎక్కువకు అమ్మితే లైసెన్స్ రద్దు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అవగాహన లేని రైతులు వ్యాపారుల చేతిలో బలి

మండలంలో ముందస్తు వర్షాలు కురవడం వల్ల రైతులు మిరప, పత్తి విత్తనాల కోసం విత్తన దుకాణాల ముందు ఎగబడ్డారు. ఇదే అదునుగా భావించిన విత్తన వ్యాపారులు రకరకాల కంపెనీల పేరుతో రైతులకు మోసపూరితమైన మాటలు చెప్పి అధిక ధరలకు కట్టబెడుతున్నారు. అవగాహన లేని రైతులు ప్రశ్నించే శక్తి లేక బలవుతున్నారు.

గుండెపోటుతో రైతు మృతి

పెద్దకడబూరు : మండలంలోని కల్లుకుంట గ్రామంలో కురువ శ్రీనివాసులు గురువారం పొలంలో పని చేస్తూ గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఇంటి పెద్ద మరణించడంతో కుటుంబ సభ్యులు రోధించడం చూసి గ్రామస్తులు కంట తడిపెట్టారు.

పెద్దమ్మ అవ్వకు ముఖకవచం బహూకరణ

- 33 తులాల వెండితో తయారు చేయించిన సర్పంచి కొండా పురుషోత్తం

చిప్పగిరి : మండలంలోని కుందనగుర్తి గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పెద్దమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా గత మూడు రోజులుగా ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. గురువారం సర్పంచి కొండా పురుషోత్తం అమ్మవారికి 33 తులాల వెండితో తయారు చేయించిన ముఖకవచాన్ని ఇంటి నుంచి మేళతాళాలతో వెళ్లి బహూకరించారు. కొత్తగా నిర్మించిన పెద్దమ్మ అవ్వ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముఖ కవచాన్ని బహూకరించారు. సర్పంచి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

కౌతాళం : శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి రూ.50 వేలు విరాళం ఇచ్చినట్లు దేవాలయ సిబ్బంది మల్లికార్జున, రాజ్ కుమార్ తెలిపారు. గురువారం ఆదోని పట్టణానికి చెందిన రాంప్రసాద్, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె ఆశాలత పేరు మీద విరాళం అందజేశారు. దేవాలయంలో నిత్యాన్నదాన కార్యక్రమంతో పాటు రాజగోపురం నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వారు తెలిపారు. భక్తులు విరాళాలు అందించి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి డొనేషన్ కౌంటర్‌కు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన డబ్బు కౌంటర్ మిషన్‌ను హైదరాబాద్‌కు చెందిన కొత్తింటి ఆనంద్ కుమార్, రూప రమ్య అందజేశారు.

ఆర్‌వి డయాబెటిస్ హాస్పిటల్

వైద్య సేవలను వినియోగించుకోండి

- మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఆర్‌వి హాస్పిటల్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని శివ సర్కిల్ సమీపంలో (గాంధీనగర్ క్రాస్ రోడ్) దగ్గర నందవరం మండలంలోని కనకవీడు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత రఘుమూర్తి స్వామి తనయుడు డాక్టర్ సేతురామ్ కరణం ఆర్‌వి డయాబెటిస్ హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డాక్టర్ సేతురామ్ (కరణం) ఎంబిబిఎస్ ఎమ్‌డి జనరల్ వారి



హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

సేవలు ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. మెడిసిన్ ఫిజీషియన్ ఆయన భార్య డాక్టర్ రంగశ్రీ దేశాయి ఎంబిబిఎస్ ఎమ్‌డి పీడియాట్రిక్ స్పెషలిస్ట్ ఆర్‌వి హాస్పిటల్‌లో సేవలందిస్తారని చెప్పారు. ఎమ్మిగనూరు ప్రాంతంలో ఎంతమంది వైద్యులున్నా కర్నూలుకు వెళ్లక తప్పదని తెలిపారు. ఆర్‌వి హాస్పిటల్‌లో అన్ని సౌకర్యాలతో చిన్నపిల్లలకు కూడా వైద్యం అందిస్తున్నట్లు చెప్పార. కె.రఘుమూర్తి స్వామి కుటుంబీకులు, కె.బాలాజీ, ప్రసాద్ స్వామి కుటుంబీకులు, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ మాధవరావు దేశాయ్, రైస్ మిల్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.



భక్తులతో ఫొటో దిగుతున్న దేవరాజ్

రాఘవేంద్రుని దర్శించుకున్న సనీ నటుడు దేవరాజ్

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని సనీ నటుడు దేవరాజ్ గురువారం సతీ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయన గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు. కన్నడ సినీ రంగంలో కథానాయకునిగా నటించిన ఆయన తెలుగులో విలన్‌గా నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. విఐపి భోజనశాలలో ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీమఠం సిబ్బందితో, భక్తులతో ఫొటోలు దిగి అందరికీ సంతోషం కలిగించారు.

స్వర్ణమయమైన రాఘవేంద్రుని మూల బృందావనం

శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో రాఘవేంద్రుని మూల బృందావనం స్వర్ణమయమై భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక శ్రీమఠంలో రాఘవేంద్రుని నిజ బృందావనాన్ని పూజారులు నిర్మాల్యం చేసి తులసి అర్చన, పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని స్వర్ణకవచాలతో, పట్టువస్త్రాలతో, వివిధ పుష్ప హారాలతో అలంకరించారు. ఆలయ అర్చకులు స్వామి వారికి నైవేద్య సమర్పణతో మంగళ హారతులు ఇచ్చారు.

వ్యవస్థ మార్పు కోసం పనిచేసే అధికారిని నియమించాలి

- ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ అహ్మద్

ప్రజాశక్తి - ఆదోని



వ్యవస్థలో మార్పు కోసం పనిచేసే అధికారిని ఆదోని ఎఎస్పీగా నియమించాలని ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎ.నూర్ అహ్మద్ కోరారు. గురువారం ఆయన ఆదోనిలో విలేకరులతో మాట్లాడారు. సుస్థిర శాంతి, అభివృద్ధి కోసం ఆదోని ఎఎస్పీగా ఆదిరాజ్ రాణానే నియమించాలని కోరారు. ప్రభుత్వం నిజాయితీ కలిగిన అధికారుల బదిలీ విషయంలో ఆచితూచి అడుగులు వేయాలన్నారు. లేకపోతే అది ప్రభుత్వానికి చేటు కలిగిస్తుందని హెచ్చరించారు. పత్రికల్లో, సోషల్ మీడియాలో వచ్చిన వార్త నిజమైతే రికార్డు స్థాయిలో రాష్ట్ర చరిత్రలో కేవలం గంట వ్యవధిలో బదిలీ అయిన అధికారి అధిరాజ్ రాణా అవుతారేమో అన్నారు. మీడియాలో పేర్కొన్న విధంగా అధికారి బదిలీకి కష్టపడిన నాయకుడు సఫలీకృతమయ్యారని, ప్రజల్లో వ్యతిరేక సందేశం వెళ్లిందని తెలిపారు. మరి ఆ నాయకుని ఏయే దందాలకు కొత్త ఎఎస్పీ అడ్డుపడతారని భయపడ్డారో ఆయనకే తెలియాలన్నారు. ఇలాంటి నాయకుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుదని, ప్రభుత్వ పెద్దలు గుర్తించాలని కోరారు. ప్రజల అభీష్టాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దశాబ్దాలుగా ఆదోనిలో అసాంఘిక, అవినీతి కార్యకలాపాలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఆదోనిలో నేరాలను అరికట్టేందుకు నిబద్ధత, నిజాయితీ గల అధికారులనే పంపాలని కోరారు.

నీటి సమస్యను ముందే చెప్పండి

- సర్పంచి ఎస్.అయ్యమ్మ

ప్రజాశక్తి - కోసిగి రూరల్

మేజర్ పంచాయతీలో పని చేస్తున్న వాటర్ మెన్ పరిధిలో ఉన్న ఏరియాలో నీటి సమస్య ఉంటే ముందుగానే తెలియజేయాలని, నీటి సరఫరా చేసే విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని సర్పంచి ఎస్.అయ్యమ్మ హెచ్చరించారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో వాటర్ మెన్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గత ఐదు రోజుల నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తోందని తెలిపారు. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడి నదీతీర ప్రాంతంలో ఉన్న నీటి బోర్లకు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని చెప్పారు. విద్యుత్ సమస్య పరిష్కారమైన వెంటనే యథావిధిగా



నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీమోహన్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని చెప్పారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు కావాలని ప్రజలతో ధర్నాలు చేయిస్తున్నారని విమర్శించారు. వైసిపి మండల సీనియర్ నాయకులు మాణిక్య రాజు, యువ నాయకులు రాజేష్, లక్ష్మన్న, వాటర్ మెన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఎర్రకోట భూదందా నిజం కాదా..?

- లోకేష్ కాదు.. నేను పోటీ చేస్తా.. గెలవండి - మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి భూదందా నిజం కాదా అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి నిలదీశారు. 'లోకేష్ కాదు.. నేను పోటీ చేస్తా.. గెలుస్తారా' అని సవాలు విసిరారు. గురువారం మాజీ ఎమ్మెల్యే తన నివాసంలో టిడిపి నియోజకవర్గ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లోకేష్ పర్యటనను విజయవంతం చేసిన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే భూదందాపై ప్రశ్నిస్తే లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడ వయస్సుకు తగ్గదన్నారు. మండలంలోని కడిమెట్ల దేవస్థానం భూమి ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పేరు మీద ఉందని, ఎండోమెంట్ 37 యాక్ట్ ప్రకారం ఆక్షన్ వేసి తీసుకున్నారా అని ప్రశ్నించారు. దానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ ఉన్నాయా, భూమిని ఎన్ని రోజులకు లీజు తీసుకున్నారు, దానికి దేవాలయానికి ఎంత చెల్లిస్తున్నారని నిలదీశారు. దాని ఆదాయం ఏం చేస్తున్నారన్నది తెలుపాలని డిమాండ్ చేశారు. కడిమెట్లలోని సర్వే నెంబర్ 707లో గల 76.77 ఎకరాల భూమిని ఎమ్మెల్యే అనుయాయులకు ఐదెకరాలు, నాలుగెకరాలు, మూడెకరాలు అప్పగించడానికి యత్నిస్తున్నారని చెప్పారు. ఈ భూమిని పేదలకు ఎందుకు పంచడం లేదని ప్రశ్నించారు. అదే గ్రామంలో 583 సర్వే నెంబరులో 9 ఎకరాల భూమిలో అక్రమ ఎర్ర మట్టి తవ్వకాలు చేయలేదా అని నిలదీశారు. ఇందుకు మైనింగ్ అనుమతి తీసుకున్నారా, లీజ్ అగ్రిమెంట్లు ఉంటే చూపించాలని ప్రశ్నించారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వయస్సు గురించి మాట్లాడడం అనాలోచితంగా ఉందని తెలిపారు. లోకేష్ ఎన్నికల్లో ఓడిపోయినందుకు పప్పు అని అంటున్నారని, తమ తండ్రి బీవీ.మోహన్ రెడ్డిపై చెన్నకేశవరెడ్డి నాలుగు సార్లు ఓడిపోయారని, ఆయనను కందిపప్పు, శనగపప్పు అని అనాలా అని విమర్శించారు. 2014లో ఎమ్మెల్యే కుమారుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తనపై ఓడిపోయారని, ఆయనను ముద్దపప్పు అని పిలవాలా అని ప్రశ్నించారు. 2024లో టిడిపి తనకే టికెట్ ఇస్తుందని, చేతనైతే టికెట్ తెచ్చుకొని గెలవాలని సవాలు విసిరారు. పట్టణంలోని ఎస్ఎస్ ట్యాంకు స్థలంలో వెంచర్ ఎవరి సహకారంతో వేశారని, ముగతి గ్రామంలో ప్రభుత్వ సొసైటీ భూమిని కబ్జా చేసుకోవాలని చూసింది ఎవరని ప్రశ్నించారు. నాగలదిన్నె గ్రామంలో శ్మశాన వాటికను ఎవరి అండతో కబ్జా చేశారని నిలదీశారు. తాము అధికారంలో వచ్చిన వెంటనే భూదందాపై సమగ్ర విచారణ చేపడతామని తెలిపారు. టిడిపి నాయకులు ముల్లా కలీముల్లా, తురేగల్ నజీర్ అహ్మద్, కొండయ్య చౌదరి, రాందాస్ గౌడ్, నారాయణరెడ్డి, నజీర్ అహ్మద్, కృష్ణమనాయుడు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

మహారాజశ్రీ కర్నూలు ఏడవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో

యం.వి.ఓ.పి.నెం.127/2022

మేక.శ్రీరామ్.
...అర్జీదారు

-ఎదురి-

4. ఎం.సరస్వతి
5. ఎం. వినీషా. ...రెస్పాండెంట్లు నెం.4,5.

4,5,రెస్పాండెంట్లకు నోటీసులు

4.ఎం. సరస్వతి భర్త లేట్ ఎం. రామిరెడ్డి,
5.ఎం. వినీషా తండ్రి లేట్ ఎం.రామిరెడ్డి
ఇద్దరి నివాసము : ఇంటి. నెం. 77- 107,
ఇందిరా నగర్, ఉల్చాల రోడ్డు కర్నూలు సిటీ.

పై నంబరు యం. వి. ఓ. పి లో అర్జీదారు రోడ్డు ప్రమాదంలో జరిగిన నష్టపరిహారం ప్రమాదం జరిగిన రోజు నుండి 18% ప్రకారము వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ పైకోర్టులో అర్జీదాఖలు చేసినాడు. ఇందులో 4,5 రెస్పాండెంట్లు అయిన మీకు ఆక్షేపణ ఉన్న తేదీ 01-06- 2023వ తేదీ పగలు 10:30 గంటలకువాయిదా ఉన్నది. పై తేదీ నాడు మీరు గాని మీ తరఫు వకీలు గానీ పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పై కేసును విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 01-06-2023

జి. నాగ శేషయ్య,
సి.వి. శ్రీనివాసులు,
అర్జీదారుపరం న్యాయవాదులు, కర్నూలు.

IN THE COURT OF THE IIND ADDITIONAL DISTRICT JUDGE: KURNOOL AT ADONI
A.S. 21/2019

K. Nagaraju and 2 others. ...Appellants
V/S
P. Lakshmi Narayana Setty and 11 others. ...Respondents

NOTICE

R5) Kunigiri Lakshmana Swamy,
S/o Late Kaseemappa,
R8) Kunigiri Govindamma,
w/o Late jayaramudu,
R9) Kunigiri Varalaxmi, D/o Late jayaramudu,
R10) Kunigiri Nagalxmi, D/o Late jayaramudu,
R11) Kunigiri Lalitha, D/o Late jayaramudu,
R12) Kunigiri Vignesh, S/o Late jayaramudu,,
(All are Hindus, Resident at Bandigeri street,
Pattikonda Village and Mandal,
Kurnool District.)

Whereas the appellants filed the appeal Preferred against the Judgment and decree passed in O.S.44/2002 on the file of the Hon'ble Junior Civil Judge Court, Pattikonda, dt.28/02/2019. You R.5, R.8 to R. 12 are therefore called upon to appear before this Hon'ble Court on 09/05/2023 at 10:30 am without fail either in person or through an advocate, otherwise the matter will be decided against you in your absence.

J.Chandra Mohan Goud,
Advocate,
Pattikonda

మహారాజశ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

ఓ.యస్.నెం.1359/2022

దిమ్మె.చెంచు నాగన్న.
...వాది

-ఎదురి -

మాదిగ.సుంకన్న తండ్రి మాదిగ. భూషణ, జోరాపురం గ్రామం, కర్నూలు మరియు జిల్లా.
...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై నంబరు దావాలో వాది, షెడ్యూలు దాఖల ఆస్తిని తన పేర రిజిస్టర్ చేసి ఇవ్వమని కోర్టు వారు ఇచ్చిన గడువు లోపల రిజిస్టర్ చేసి ఇవ్వమని ఇవ్వని యడల కోర్టు వారు రిజిస్టరు చేసి ఇవ్వమని సదరు షెడ్యూలు దాఖల ఆస్తిపైన పర్మనెంట్ ఇంజక్షన్ ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 19.5.2023 వ తేదీ పగలు 10:30 గంటలకు వాయిదా ఉన్నది. పై తేదీ నాడు మీరు గాని మీ తరఫు వకీలు గానీ పైకోర్టులో హాజరై తెలుపు కొనవలెను. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పై దావాను విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు : కర్నూలు డి, కర్నూలు సబ్ – డి, కర్నూలు మండలం, జోహార పురం గ్రామంలోని ఆస్తి వివరము సర్వే. నెంబరు. 139/ 1 ఎకరం 0.01.31 సెంట్లకు గాను ఎక.0.11సెంట్లు.
తూర్పు :30 అడుగుల రోడ్డు
పడమర : ఇతరుల స్థలం
ఉత్తరము :ఇతరుల స్థలము
దక్షిణం :40 అడుగుల వెడల్పు గల రోడ్డు

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 19-05-2023

కడియాల రామ పుల్లయ్య,
వాదిపరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు ఆరవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో

ఇ.పి.నెం.104/2020 ఇన్ ఓ. యస్.నెం.30/2016

సి.విజయ్ కుమార్. ...డి.హెచ్.ఆర్

-ఎదురి-

యం.మహబూబ్ బాషా. ...జె.డి.ఆర్

జె.డి ఆర్ కు ఆర్డర్ 21 రూల్ 34 సి.పి.సి ప్రకారము నోటీసులు

యం. మహబూబ్ బాషా తండ్రి యం. మహమ్మద్ హుస్సేన్,వ్యాపారము, ఇంటి నెంబర్ 18- 19 సి 3, నందికొట్కూరు, కర్నూలు జిల్లా.

పై నంబరు ఇ.పి లో డి.హెచ్‌ఆర్, జె.డి.ఆర్ పైన 13-12-2019వ పొందిన అవార్డును అమలు జరుపుతూ షెడ్యూలు ఆస్తిని రిజిస్టర్ చేసి ఇవ్వమని కోరుతూ అమలు అర్జీ దాఖలు చేసినాడు. ఇందులో జె.డి.ఆర్ అయిన నీకు ఆక్షేపణ ఉన్న 28.6.2023 వ తేదీ పగలు 10:30 గంటలకు వాయిదా ఉన్నది. పై తేదీ నాడు మీరు గాని నీ తరఫు వకీలు గానీ పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు : ఆస్తి నందికొట్కూరు లో ఉన్నది.
నందికొట్కూరు సబ్ -రిజిస్ట్రేషన్ - జిల్లా,
కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా,
ఇంటి. నెంబరు. 18- 19 సి3(0.03 3/4త్)
ఖాళీ స్థలం.
బౌండరీస్ :
తూర్పు : భీమ్ శెట్టి నాగయ్య
పడమర : రోడ్డు
ఉత్తరము : షరీఫ్ మియ్య ఇల్లు.
దక్షిణం : లాయర్ వెంకటరెడ్డి ఇల్లు మరియు ఖాళీ స్థలం.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 28-06-2023

సి.విజయ్ కుమార్,
డి.హెచ్.ఆర్.పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు ఆరవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో

ఇ.పి.నెం.30021/2019 ఇన్ ఎ. ఎ. నెం.150/2018

యం/యస్.శ్రీరామ ఫైనాన్స్ కో లిమిటెడ్. రిప్రజెంటెడ్ బై ఇట్స్ జి.పి.ఏ హోల్డర్.
...డి.హెచ్.ఆర్

-ఎదురి -

షేక్ శేషావలి.ఎ వగైరా.
...జె.డి.ఆర్

రెండవ జె.డి ఆర్ కు ఆర్డర్ 21 రూల్ 66 సి.పి.సి ప్రకారము నోటీసులు

2.అబ్బాస్.యస్ తండ్రి యస్. అబ్దుల్, ఇంటి.నెంబర్. 44-54/1, ప్రకాష్ నగర్, కర్నూలు.

పై నంబరు ఇ. పి లో డి.హెచ్. ఆర్, పొందిన అవార్డును అమలు జరుపుతూ జే.డి.ఆర్-2 తాలుకు షెడ్యూలు ఆస్తిని జప్తి చేసి వేలామునకు తెచ్చినాడు. షెడ్యూలు ఆస్తి యొక్క వేలం షరతులు నిర్వహించుటకు గాను 16. 6. 2023వ తేదీన వాయిదా ఉన్నది. ఇందులో రెండవ జె.డి.ఆర్ అయిన నీకు ఆక్షేపణ ఉన్న 16.6.2023 వ తేదీ పగలు 10:30 గంటలకు వాయిదా ఉన్నది. పై తేదీ నాడు మీరు గాని నీ తరఫు వకీలు గానీ పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు : కర్నూలు డి, కర్నూలు సబ్ – రిజిస్ట్రేషన్ జిల్లా, మామిదాలపాడు గ్రామం, మామిదాల పాడు గ్రామపంచాయతీ లోని సర్వే.నెంబర్. 238/2, 238/3,238/4,238/5లో ప్లాట్.నెంబర్. 105, 106, మొత్తం విస్తీర్ణం: 266.66 చ.గజాలు
తూర్పు : ప్లాట్. నెంబర్.107.
పడమర : ప్లాట్. నెంబర్.104
ఉత్తరము : 30 అడుగుల రోడ్డు
దక్షిణం : ప్లాట్.నెంబర్. 115, మరియు 116.
ప్రస్తుతం డి.హెచ్. ఆర్.మదింపు :రూ 15,00,000/-

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా : 16-06-2023

వై.సుబ్బారాయుడు,
యం.నారాయణ నాయక్,
డి. హెచ్.ఆర్.పరం న్యాయవాదులు,
కర్నూలు.





మహిళలతో మాట్లాడుతున్న నారా లోకేష్

వేతనాలు బెత్తెడు.. పని బారెడు

- సమస్యల సుడిగుండంలో ఆశా వర్కర్లు
- పని భారంతో అల్లాడుతున్న వైనం
- పట్టించుకోని ప్రభుత్వం
- చాలిచాలని వేతనాలతో అవస్థలు



ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వేతనాలు బెత్తేడు.. పని మాత్రం బారెడు.. అన్న చందంగా ఆశా వర్కర్ల విధులు, వేతనాలు ఉన్నాయి. గ్రామాల్లో, పట్టణాల్లో వీరిని మించిన సేవకులు ఉండరు.. వీరికి 'గ్లోబల్ హెల్త్ లీడర్' అని కూడా బిరుదు ఉంది. వీరు పొద్దున లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ప్రజా ఆరోగ్యంపైనే దృష్టి పెడతారు. గ్రామాల్లో, వార్డులలో తిరుగుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారా.. లేదా చూడటం.. వారిని స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లి పిహెచ్‌సిలలో, అర్బన్ హెల్త్ సెంటర్‌లలో వైద్య సేవలు అందేలా చూడడం వీరి పని. అయితే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఆశాలకు మరింత భారం మోపుతోంది. రెండు స్థాయిలో తిరగాల్సిన ఆశలను ఉదయం 9 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సచివాలయాలు విలేజ్ క్లినిక్‌లలో కూర్చోవాలని ప్రభుత్వం నిబంధన తెచ్చి, మరింత పని ఒత్తిడిని పెంచుతోంది. క్లినిక్ సచివాలయాలకు వచ్చేలోపే ఆశాలు క్షేత్రస్థాయిలో తిరిగి బాలింతలు, గర్భవతులు, శిశువుల వివరాలు సేకరించాలి. ఫీవర్, తదితర సర్వేలు చేయాలి. సమయంతో సంబంధం లేకుండా పనిచే యాల్సిన పరిస్థితి రావడంతో ఆశలు పని ఒత్తిడికి, వేధింపులకు గురవుతున్నారు. కనీసం కుటుంబ సభ్యులకు సమయం కేటాయించలేని స్థితిలో పనిచేస్తున్నామని ఆశా వర్కర్లు వాపోతున్నారు. రికార్డ్ లు కొనుగోలు చేసిన ఖర్చులను ఆశాలే భరించాల్సి రావడంతో వారిపైన అదనపు ఆర్థిక భారమూ పడుతోంది. 104 మొబైల్ వాహనాల సిబ్బందికి పలు సౌకర్యాలు కల్పించాలి. వీటికి సంబంధించిన అదనపు భారం ఆశాలే భరిస్తున్నారు. ఇచ్చే పదివేల వేతనంలో రెండు భాగాలుగా ఇస్తున్నారని, నెలకు రూ.3-4 వేల వరకు అదనపు పనులకు తమ సొంత డబ్బులను ఖర్చు చేయాల్సి వస్తుందని ఆశాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవులు కానీ లేకపోవడంతో ఆశాలు ఒత్తిడికి లోనవుతున్నారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు అని, రెగ్యులర్ చేయాలని అనేక ఆందోళన చేస్తున్న మా గోడును ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆశాలు పేర్కొంటున్నారు.

ఆశ వర్కర్లకు వర్తించని సంక్షేమ పథకాలు...

అరకొర వేతనాలతో పని చేస్తున్న ఆశ వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు లేవు. వితంతు పెన్షన్లు ఆపేశారు. కుటుంబంలో ఎవరైనా పెన్షన్ దారులు ఉన్నారంటే వీరికి కూడా పెన్షన్లు రావడం లేదు.

ఎన్‌హెచ్‌ఎం నిబంధనలు తుంగలో...

నేషనల్ హెల్త్ మిషన్ నిబంధన ప్రకారం ప్రతి 1000 నుండి 12 వందల జనాభాకు రూరల్ ప్రాంతంలో ఒక ఆశా వర్కర్, పట్టణ ప్రాంతం అయితే 2000 నుండి 2500 జనాభాకు ఒక ఆశ వర్కర్లు నియమించాలి. ఆ నిబంధనలు తుంగలో తొక్కి ఆశాలపైన మరింత పని భారం పెంచారు.

పదవి విరమణ పేరుతో ఆశాలకు ద్రోహం...

దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏపీలో ఆశ వర్కర్లను పదవి విరమణ చేస్తున్నారు. పదవీ విరమణ తర్వాత ఐదు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడంతో పాటు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఈ నిబంధనలను పాటించడం లేదు.

పెరుగుతున్న రాజకీయ వేధింపులు

ఆశాలపై రాజకీయ వేధింపులు పెరిగిపోతున్నాయి. రాజకీయ వేధింపులకు గురిచేస్తూ అర్ధాంతరంగా ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారు. ఎమ్మెల్యే, ఎంపీ స్థాయి నుండి కూడా ఒత్తిళ్లతో ఆశాలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, నియామకాలను రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

గ్లోబల్ హెల్త్ లీడర్స్‌గా గుర్తింపు

కోవిడ్ తర్వాత ఆశా వర్కర్ల సేవలు దేశాన్ని కాక ప్రపంచ స్థాయిలో గుర్తింపు రావడం విశేషం. వారి సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి గ్లోబల్ హెల్త్ లీడర్ పురస్కారాన్ని భారతదేశ ఆశా వర్కర్లకు ఇచ్చింది. ఇంతటి గుర్తింపు వచ్చిన వీరికి కనీసం ఉద్యోగ భద్రత లేదు. రెగ్యులర్ చేయాలని అనేక ఆందోళన చేస్తున్న తమ గోడును ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆశాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇచ్చి, ఏఎన్ఎం శిక్షణ పొందిన ఆశా వర్కర్లకు ప్రభుత్వ పోస్టులలో భర్తీ సందర్భంగా వెయిటేజ్ ఇచ్చి, ఆశ వర్కర్లు చనిపో యిన వారి కుటుంబానికి రూ.పది లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆశావర్కర్లు పేర్కొంటు న్నారు.

అడుగడుగునా ఘన స్వాగతం

- కల్లూరు మండలంలో యువగళం
- మహిళలు హారతులు...యువత కేరింతలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 89వరోజు పాణ్యం అసెంబ్లీ నియోజవర్గం కల్లూరు మండలంలో సాగింది. పాదయాత్ర పొడవునా అడుగడుగునా మహిళలు నీరాజనాలు పడుతూ లోకేష్‌కు స్వాగతం పలికారు. లోకేష్‌ను చూసేందుకు రోడ్ల వెంట మహిళలు, వృద్ధులు, యువకులు వేచి చూశారు. యువకులు బాణాసంచా కాలుస్తూ కేరింతలు కొడుతూ నినాదాలు చేశారు. రేమడూరు విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన పాదయాత్ర... పుసులూరు, బొల్లవరం, బస్తిపాడు, చినకొట్టాల మీదుగా పెదకొట్టాలకు చేరుకుంది. వాల్మీకి బోయలు, ఎస్సీలు, ఆయా గ్రామాల ప్రజలు లోకేష్‌ను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. బొల్లవరంలో మహిళలతో ముఖాముఖి సమావేశమై వారి సాధకబాధకలు విన్నారు. బొల్లవరం శివార్లలో పత్తిచేలోకి దిగిన లోకేష్ అక్కడ మహిళారైతును కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండెకరాల కౌలుకు తీసుకొని పత్తిపంట వేశామని, నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉందని, పంట చేతికొచ్చేవరకు నమ్మకం లేదని, కూలీఖర్చులు, పురుగుమందుల ధరలు విపరీతంగా పెరిగాయని, గతఏడాది మొక్కజొన్న వేస్తే నష్టం వచ్చిందని మహిళారైతు మల్లేశ్వరి తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించేలా చర్యలు తీసుకుంటామని, చంద్రన్న ప్రభుత్వం రైతులు, కౌలురౌతులకు అండగా నిలుస్తుందని లోకేష్ హామీ ఇచ్చారు.

అరక దున్నుతూ రైతన్న కష్టాలు తెలుసుకున్న లోకేష్

బొల్లవరం శివారులో చంటిబిడ్డను కాడిమధ్య ఉయ్యాలలో వేసి, సేద్యం చేస్తున్న రైతును యువనేత లోకేష్ కలిశారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ అరక దున్నుతూ రైతన్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రైతు మౌలాలి మాట్లాడుతూ... 3ఎకరాలు కౌలుకు తీసుకొని గతంలో మొక్కజొన్న వేశానని, రూ.80వేలు పెట్టుబడి అయితే, వచ్చిన పంట పెట్టుబడికి సరిపోయిందని, మూడెకరాలకు రూ.60వేలు చేతిడబ్బులు కట్టానని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కౌలురైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చట్టం తెస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. గురువారం మొత్తంగా 11.9 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగింది. పాదయాత్రలో టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, పాణ్యం నియోజకవర్గ ఇంఛార్జి గౌరు చరితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిసి.జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఆహార కమిషన్ మాజీ సభ్యులు గుడిసె కృష్ణమ్మ, నంద్యాల జిల్లా టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు పార్వతమ్మ పాల్గొన్నారు.

ఈ విద్యా సంవత్సరం నుండే నంద్యాల వైద్య కళాశాల తరగతులు

- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మెడికల్ కళాశాల నిర్మాణ పనులు 90 శాతం మేర పూర్తయ్యాయని, ఈ విద్యా సంవత్సరం 150 మంది ఎంబిబిఎస్ విద్యార్థులు విద్యనభ్యసించేలా జాతీయ వైద్య విద్యా మండలి అనుమతులు మంజూరు చేసిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజని పేర్కొన్నారు. గురువారం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌తో కలిసి నూతన మెడికల్ కళాశాల నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. మంత్రి విడదల రజిని మాట్లాడుతూ మెడికల్ కళాశాల నిర్మాణానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఛేధించి నిర్మాణ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది 17 మెడికల్ కళాశాలల నిర్మాణ పనుల్లో ఐదు మెడికల్ కళాశాలలను ప్రాధాన్యతగా తీసుకొని పనులు ప్రారంభించామన్నారు. ఇందులో విజయనగరం, నంద్యాల, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం కాలేజీలలో ఈ ఏడాది ఆగస్టు నుండి మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ విద్యార్థులు విద్యను అభ్యసించేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇప్పటికే మూడు కాలేజీలకు జాతీయ వైద్య విధాన మండలి అనుమతులు వచ్చాయన్నారు. ఈ ఏడాది 750 ఎంబిబిఎస్ సీట్లు రాష్ట్రానికి వస్తాయన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా కొత్త జిల్లాల ఏర్పాటులో జిల్లాకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన మెడికల్ కళాశాల నిర్మాణం పనులు పూర్తి చేస్తున్నామన్నారు. ఎన్ని రాజకీయ ఒత్తిళ్లు అడ్డం వచ్చినా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని కళాశాల నిర్మాణానికి విశేష కృషి చేశారని మంత్రి తెలిపారు. అంతకు ముందు మంత్రి మెడికల్ కళాశాల నిర్మాణ స్ట్రక్చర్ల చాయ చిత్ర ప్రదర్శనను తిలకించారు.



మాట్లాడుతున్న విడదల రజని, చిత్రంలో మంత్రి బుగ్గన, ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్

రోగులకు మెరుగైన సేవలు అందించండి

రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆస్పత్రి వైద్యాధికారులను ఆదేశించారు. సర్వజన వైద్యశాలలోని వార్డులను పరిశీలించారు. వార్డుల్లో ఆమె తిరుగుతూ రోగులను ఆత్మీయంగా బాగున్నారా అని పలకరిస్తూ క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ఓపి బ్లాక్, ఎంసిహెచ్, ఎన్ఐసియు, ఆపరేషన్ థియేటర్లను, అత్యవసర చికిత్స విభాగాలను సందర్శించారు. అలాగే అక్కడే వున్న రోగులతో మాట్లాడుతూ ఇక్కడ సేవలు ఎలా వున్నాయని అడిగి తెలుసుకున్నారు. మందులు సకాలంలో అందిస్తున్నారా లేదా అని గర్భిణీ స్త్రీలతో మాట్లాడారు. ఆమె వెంట కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్, ఎపిఎంఎస్ఐడిసి ఎండి మురళీధర్ రెడ్డి, నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, డిసిహెచ్ఎస్ జఫ్ఫరుల్లా, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, ఆస్పత్రి పర్యవేక్షకులు వరప్రసాద్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ స్వర్ణలత ఉన్నారు.

మంత్రికి ఐఎంఎ వినతి

నంద్యాల : ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని నంద్యాల పర్యటన సందర్భంగా గురువారం ఐఎంఎ రాష్ట్ర శాఖ తరఫున ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కష్ణ వినతి పత్రం అందించారు. ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ఏక గవాక్ష విధానంలో ఏర్పాటు చేయాలని, 15 మీటర్ల లోపు భవనాల ఆసుపత్రులకు, జాతీయ భవన నిబంధనలకు అనుగుణంగా అగ్నిమాపక నిరభ్యంతర పత్రం లేకుండా ఆసుపత్రిల రిజిస్ట్రేషన్ చేయాలని, ఒక్క స్పెషాలిటీ తో ఉన్న 20 పడకల ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ వైద్యుల రక్షణ చట్టం ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సవరించాలని, వైద్యులపై ఆరోపణలు వచ్చినప్పుడు సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా కేసులు నమోదు చేయడానికి అనుసరించాల్సిన నిర్దిష్ట విధానం రూపొందించాలని కోరారు. ఈ అంశాలన్నీ రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శితో చర్చించి సమస్యలు పరిష్కరించడానికి తగు నిర్ణయాలు తీసుకుంటామని, ఐఎంఏ తెలిపిన అంశాలను అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు మధుసూదనరావు, రాకేష్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు జఫరుల్లా, చంద్రశేఖర్, కోశాధికారి పనిల్, వర్కింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు అనిల్ కుమార్, వినోద్,ఐఎంఏ మహిళా విభాగం నాయకులు నాగమణి, నర్మదా పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలం లోని నందవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రెండవ రోజు నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి చౌడేశ్వరి దేవస్థానం మాజీ చైర్మన్ పి.ఆర్ వెంకటేశ్వర రెడ్డి, కేడీసీసీ బ్యాంకు జిల్లా డైరెక్టర్ పి.ఆర్ మురళీమోహన్ రెడ్డి, వైసిపి నాయకులు తులసి రెడ్డి, గణేష్ యాదవ్, పెద్ద సుబ్బయ్య గౌడ్, చిన్న ఓబుల్ రెడ్డి, భక్తవత్సల రెడ్డి, నాగరాజు, లారీ తిరుపాల్, బాలయ్యల ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రభుత్వం అందిస్తో ందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివరామయ్య, ఎంఈఓ స్వరూప, వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, బనగానపల్లె రూరల్ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ గర్జప్ప, పంచాయతీరాజ్ ఇంజనీర్ వెంకట రమణ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, మండల అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** వైసిపి ప్రభుత్వంతోనే గ్రామ స్వరాజ్యం వస్తుందని సుపరిపాలన సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం నుండి సోమయాజులపల్లి గ్రామంలో సర్పంచి ఎల్ లావణ్య ఎంపీటీసీ సభ్యుడు రామయ్యల ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వము నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వము అందించిన సంక్షేమ పథకాలను, వారు పొందిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ దేసు వెంకట్రాంరెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ముడివేల పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గంగుల నాని అన్నారు. నియోజవర్గంలోని దోర్నిపాడు మండల కేంద్రం ఎస్సీ కాలనీలో ఐదవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసన సభ్యులు గంగుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి సమస్యలను తీసుకెళ్లాగా.. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సొసైటీ చైర్మన్ భూమా చెంచి రెడ్డి, ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, జెడ్పీటీసీ పయిడేల శకుం తమ్మ, బత్తుల నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ లక్ష్మి రెడ్డి,సర్పంచ్ శానికాదేవి, అమ్మిరెడ్డి నగరం సర్పంచ్ లక్కు చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే



బిజెపిని వీడి టిడిపిలో చేరుతున్న నాయకులు

50 కుటుంబాలు బిజెపిని వీడి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన యాభై కుటుంబాలు బిజెపిని వీడి టిడిపిలో చేరాయి. గురువారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు ప్రసాద్‌తో పాటు నయీమ్ జ్ఞాన ప్రకాష్, శివ, హరి,రాముడు, రాకేష్ ,ప్రదీప్, నాగరాజు, బాలరాజు,మహేంద్ర, ప్రమోద్,మహేష్, శ్రీకాంత్, సాగర్,బాల యేసు,ఓబులేసు, సుబ్రహ్మణ్యం,పుల్లయ్య,అశోక్, నాగేశ్వరరావు,మరో 50 కుటుంబాలు బిజెపిని వీడి టిడిపిలో చేరాయి. వీరికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు విసుగు చెంది టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, లాయర్ నాగేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హక్కుల కోసం ఉద్యమించాలి : వ్యకాసం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి డేవిడ్ పేర్కొన్నారు. గురువారం బండి ఆత్మకూరు గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధిహామీ కూలీలకు రోజువారి వేతనం 600 రూపాయలు ఇచ్చి, 200 రోజులు పని కల్పించి, ప్రయాణపు అలవెన్సులు, మజ్జిగ, టెంటు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 15వ తేదీన జిల్లా కార్యాలయం ముట్టడికి పెద్ద ఎత్తున ఉపాధి హామీ కూలీలు హాజరు కావాలని కోరారు. వ్యకాసం నాయకులు, మహిళా కూలీలు, మేటీలు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ కూలీలతో సమావేశమైన నాయకులు

సంక్షేమ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సంక్షేమ క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ ఆవిష్కరించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో నవరత్నాల సంక్షేమ క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్‌తో పాటు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, డిఎల్డివో జనార్ధన్ తదితరులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ రూపొందించిన 2023-24 ఆర్థిక సంవత్సర సంక్షేమ క్యాలెండర్‌ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులకు పంపిణీ చేయాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏడాది పొడవునా ఏ నెలలో ఏ సంక్షేమ పథకాల లబ్ధి అందిస్తున్నామన్నది సంక్షేమ క్యాలెండర్ ద్వారా ముందుగానే ప్రకటించి తదనుగుణంగా ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తుందన్నారు.



సంక్షేమ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, తదితరులు



స్థల పరిశీలన చేస్తున్న కలెక్టర్, ఎస్‌పి

ప్రభుత్వ భవనాలకు స్థల పరిశీలన

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని సుగాలి మెట్ట పరిసర ప్రాంతాల్లో పోలీస్ శాఖకు అవసరమైన ప్రభుత్వ భూమిని కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, ఎస్‌పి రఘువీర్ రెడ్డి పరిశీలించారు. నంద్యాల నూతన జిల్లాగా ఏర్పాటు అయిన తరువాత ప్రభుత్వ భవనాల కోసం స్థల అన్వేషణ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారి వెంట ప్రభుత్వ కార్యాలయాలు నిర్మితమైతే అందరికీ ఆమోదయోగ్యంగా వుంటుందని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం తహశీల్దార్ మల్లికార్జున రెడ్డి, ఎస్ఐ సుధాకర్ రెడ్డి, తదితరులలు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన డిఎస్పీలు

ప్రజాశక్తి నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ సాధారణ బదిలీలలో భాగంగా ఆత్మకూరు డిఎస్పీగా ఏ . శ్రీనివాసరావు, ఆళ్లగడ్డ డిఎస్పీగా బి .వెంకట రామయ్య , ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్పీగా రంగముని లు బాధ్యతలు చేపట్టిన అనంతరం నంద్యాల జిల్లా ఎస్పీ కె .రఘువీర్ రెడ్డిని గురువారం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో పుష్పగుచ్చంతో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం జిల్లాలోని సబ్ డివిజన్ లలో శాంతిభద్రతల గురించి ఎస్పీ వారితో చర్చించారు.





మంత్రి బుగ్గన్న ఇంటి వద్ద మంత్రి రజిని

మంత్రి బుగ్గన ఇంటికి ఆరోగ్య శాఖ మంత్రి

ప్రజాశక్తి - బేతంచర్ల

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం నాడు నంద్యాలలో జరిగిన కార్యక్రమం ముగిసిన అనంతరం బేతంచర్లలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సొంత ఇంటికి రావడం జరిగింది. డోన్ నియోజకవర్గంలోని ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పనులపై ఆయా సంబంధిత వైద్య అధికారులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిలాని వైద్యశాఖ విడత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ లిస్టులో 11 మంది లైసెన్స్ ఇంజనీర్లు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 11 మంది లైసెన్స్ ఇంజనీర్ లను మున్సిపాలిటీ అధికారులు బ్లాక్ లిస్ట్‌లో పెట్టినట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు వెల్లడించారు. రాష్ట్ర మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్థానిక టౌన్ ప్లానింగ్ మున్సిపల్ అధికారులు అధికారులు వెల్లడించారు. సమాచారం మేరకు బిల్డింగ్ అప్రూవల్ లో ప్రభుత్వానికి చెల్లించాల్సిన 14శాతం మున్సిపాలిటీ రుసుము చెల్లిం చలేదని బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. పట్టణంలో ఇంకా అనేక మంది ఉన్నట్లు సమాచారం. కేవలం 11మందినే బ్లాక్ లిస్టులో ఉంచడం పై మున్సిపల్ అధికారుల తీరు విమర్శలకు దారీ తీస్తోంది.

ఘనంగా ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని కాశీభట్ల మల్లికార్జున శాస్త్రి ఇంటి ఆవరణంలో యోగి కాశీభట్ల మల్లికార్జున ట్రస్ట్ ఆధ్వర్యంలో జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ట కనుల విందుగా జరిగింది. పుష్పగిరి పీఠాధిపతి వీర శంకర భారతి స్వామి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు అను గ్రహభాషణ చేశారు. ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు గంగుల ప్రతాపరెడ్డిలు పాల్గొని పీఠాధిపతితో ఆశీర్వాదాలు పొందారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల, మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి



మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి బుగ్గన

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఇటీవల మరణించిన చిన్న పాము షావలి కుటుంబ సభ్యులను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పరామార్శించారు. బేతంచర్ల పట్టణంలోని సంజీవ నగర్ కాలనీకి చెందిన చిన్న పాము షావలి గత నెలలో కుక్క కరవడం వల్ల గాయపడి చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. సంజీవ్ నగర్‌లోని మృతుడి ఇంటి దగ్గరికి గురువారం నాడు మంత్రి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబాన్ని తప్పకుండా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండలం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నిరంజన్ తిరుమలేశ్వర్ రెడ్డి, బ్రహ్మానాయుడు, చైర్మన్ రామచంద్రుడు ,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

అధిక వర్షాల పట్ల రైతులకు ముందస్తు హెచ్చరికలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అధిక వర్షాల వల్ల రైతులు తమ పంటలను ముంపునకు గురైనప్పుడు వెంటనే చేపట్ట వలసిన పనులను గురించి రైతు భరోసా కేంద్రాల ద్వార రైతులకు వెంటనే తెలియ జేయాలని జిల్లా వ్యవసాయ అధికారి టి. మోహన్ రావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. పంటలతో వర్షపు నీరు నిలబడి నప్పుడు నీటిని కాలువ తీసి పూర్తిగా వేయాలన్నారు. వరి ప్రస్తుతం పంట కోత దశలో ఉన్నది. వరి రకం బిపిటి - 5204 రకం మొలక రావడానికి అవకాశం ఉందని, రైతులు మొలకలు రాకుండా ఉండడానికి గాను 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలని, పలు సూచనలు సూచించారు. **రుద్రవరం:** ఈనెల 6 నుంచి 9 వ తేదీ వరకు మోచా తుఫాను ప్రభావం ఉన్న కారణంగా మండలంలో అకాల వర్ష ప్రభావం ఉండవచ్చు అని ముందస్తు హెచ్చరికలను దృష్టిలో వుంచుకుని వరి రైతులు తమ పంటలను అధిక వర్షాల వల్ల ముంపునకు గురైనప్పుడు వెంటనే చేపట్టవలసిన పనులను గురించి సూచనలు ఇవ్వడం జరిగిందని వ్యవసాయ అధికారి జ్యోతి తెలిపారు. ఆర్‌బికె సిబ్బంది వెంటనే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వెంటనే తెలియజేయాలని అన్నారు. ఇతర సమాచారము కొరకు దగ్గరలోని రైతు భరోసా కేంద్రాన్ని కాని, మండల వ్యవసాయఅధికారి కార్యాలయాన్ని రైతులు సంప్రదించాలన్నారు.

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా ఆదినారాయణ బాధ్యతలు

ప్రజాశక్తి - నంద్యాల లీగల్ రిపోర్ట్

నంద్యాల న్యాయస్థానంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా ఆదినారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా నంద్యాలకు వచ్చిన ఆదినారాయణకు నంద్యాల న్యాయవాదులు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ నంద్యాల న్యాయస్థానంనకు రావడం ఆనందంగా ఉందని అన్నారు. నంద్యాల న్యాయస్థానంలోని న్యాయవాదులు అందరూ సహకరించాలని కోరారు. నంద్యాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎం.విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనేక రోజుల నుండి ఖాళీగా ఉన్న స్థానంనకు జడ్జి రావడం హర్షణీయం అన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షులతో పాటు న్యాయవాదుల సంఘం అందరూ జడ్జికి అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రెసిడెంట్ రఘు ప్రకాష్, జనరల్ సెక్రెటరీ ప్రతాపరెడ్డి, జాయింట్ సెక్రెటరీ యాగంటి పల్లె మద్దులేటి యాదవ్, ట్రెజరర్ ఖాద్రి, లైబ్రరీ నందం బాబూరావు,స్పోర్ట్స్ కల్చర్ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి, లేడీ రిప్రజెంటేటివ్ రాజేశ్వరి దేవి, తదితరులు పాల్గొన్నారు.



ఇన్చార్జ్ ఎస్వోతో చర్చిస్తున్న డీఈవో అనురాధ

ఉత్తీర్ణత కాని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి - చాగలమర్రి

జిల్లాలోని కస్తూర్బా గురుకుల కళాశాలల్లో చదువుతూ ఉత్తీర్ణత కాని విద్యార్థినులకు ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి అనురాధ తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని కస్తూర్బాలో నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రాన్ని గురువారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 426 మంది ఇంటరు ఫైయిల్ అయిన విద్యార్థినుల కోసం చాగలమర్రి, వెలుగోడు, నంద్యాల, బనగానపల్లె, సంజామల, గడివేముల కస్తూర్బా పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారన్నారు. చాగలమర్రి కస్తూర్బాలో ఆళ్లగడ్డ, చాగలమర్రి, శిరువెళ్ల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ కస్తూర్బా పాఠశాలలకు చెందిన 48మందికి శిక్షణా తరగతులు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం స్థానిక కస్తూర్బా పాఠశాలలో వివాదస్పదమైన ప్రహరీ గోడ స్థల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అనురాధ, పీఆర్ ఏఈ కొండారెడ్డి, ఇన్చార్జ్ ఎస్వో హబిబున్నీసా, సీఆర్పీ కొండయ్య, అమీర్ ఖాన్,హుసేన్ లు పాల్గొన్నారు.

ఒరిగిన విద్యుత్ స్తంభానికి మరమ్మతు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి -ప్యాపిలి

ప్యాపిలి బాలికల ఉన్నత పాఠశాల వెనుక బాగాన ఒరిగిన విద్యుత్ స్తంభము కు మరమ్మతులు చేశారు. విద్యుత్ స్తంభం ఒరిగి ఉన్నందువల్ల ప్రమాదం పొంచి ఉన్నందువల్ల 'పొంచి ఉన్న ప్రమాదం' ప్రజాశక్తి పత్రికలో మంగళవారం అనే శీర్షిక వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన ఏ ఈ వినయ్ కుమార్ ఆదేశాల మేరకు తన సిబ్బంది మరమ్మ తులు చేశారు. ప్రజాశక్తి వార్తకు స్పందించి విద్యుత్ స్తంభంను మరమ్మతులు చేయడం వల్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



మరమ్మతులు చేసిన విద్యుత్ స్తంభం(నేడు)

దగ్ధమైన పంట పరిశీలన

ప్రజాశక్తి - చాగలమర్రి



మండలంలోని గొట్లూరు గ్రామంలో అగ్నిప్రమాదానికి గురై దగ్ధమైన మొక్కజొన్న పంటను వీఆర్వో హసన్, సచివాలయ వ్యవసాయ సహాయకురాలు శైలజ గురువారం పరిశీలించారు. పంట దగ్ధమైన పొలానికి వెళ్లి పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు అందజేస్తా మన్నారు.. అనంతరం రైతులతో పంట ఎంత మేర నష్టపోయిందని అడిగి తెలుసుకున్నారు. నష్టం వివరాలు జిల్లా అధికారులకు నివేదిస్తామని తెలిపారు.

పగిడ్యాలలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పగిడ్యాల

కర్నూల్ అమీలియా హాస్పిటల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ పేరుమాళ్ళ శేషన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం కు అందించడం కోసం ఆరోగ్య సూచనల కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీ యమన్నారు. డాక్టర్ సహబ్, డాక్టర్ వెన్నెల స్థానిక ప్రజలకు బిపి, షుగర్ పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్యాంపు కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, పృధ్వీ, తదితరులు పాల్గొన్నారు.

వేలంపాటల్లో పెరిగిన ఆదాయం

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని చింతలచెరువు గ్రామంలోని దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల భూముల వేలంపాటలు ఈవో సాయి జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన 9.90 ఎకరాలకు గత సంవత్సరం రూ. 85.5వేలకు పాట జరగగా ప్రస్తుతం రూ.1.24లక్షలకు వేలం పాట జరిగింది. ఈశ్వర స్వామి దేవాలయం 12.75 ఎకరాలకు గతేడాది రూ. 54 వేలకు వేలం పాట జరగగా, ప్రస్తుతం రూ.67వేలకు వేలం జరిగింది. భైరవస్వామి దేవాలయానికి చెందిన 4.95ఎకరాలకు గాను గతేడాది రూ. 14.5 వేలకు వేలం జరగగా, ప్రస్తుతం రూ. 15 వేలకు వేలంపాట జరిగింది. గత సంవత్సరం కంటే ఇప్పుడు జరిగిన కౌలు వేలంపాటలో రూ 51వేలు ఆదాయం పెరిగిన్నట్లు ఈఓ తెలిపారు. ఆ కార్యక్రమంలో ఆత్మకూరు ఈవో కార్తిక్, గ్రామ పెద్దలు నరసింహా రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి,హనుమంతరెడ్డి, వేణుగోపాల్, రామనాథ్ రెడ్డి, నారాయ ణరెడ్డి, చెన్నకేశవరెడ్డి, సుమన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాటికాపరులకు, బేగరులకు

రూ.5000 పెన్షన్ ఇవ్వాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - పాములపాడు

కాటికాపర్లకు, గుంతలు తీసే బేగరులకు రూ.5000 పెన్షన్ ఇచ్చి, వారిని నాలుగో తరగతి ఉద్యోగస్తులుగా గుర్తించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రామదాసు డిమాండ్ చేశారు. గురువారం నాడు పాములపాడు మండలంలో కాటికాపరుల, బేగరుల సంఘం కార్యదర్శి జయరాజ్ అధ్యక్షాన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రామదాసు హాజరై మాట్లాడారు. బేగరులుగా పనిచేసే వారికి బ్లౌజులు పనిముట్లు ఇవ్వాలని, వారి కుటుంబ జీవనాధారం కోసం మూడు ఎకరాల భూమిని, మూడు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము వీరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. నేటికీ గ్రామాలలో దళితులకు స్మశాన వాటిక లేక అవస్థలు గురవుతున్నారని ప్రభుత్వాలు స్పందించి స్మశాన వాటిక లేని గ్రామాలలో వెంటనే స్థలాలను చూపించి జీవో నెంబర్ 1235 ప్రకారం స్మశానవాటికలో బోరు, షెడ్డు నిర్మించాలన్నారు. అనంతరం పాములపాడు నూతన మండల కమిటీని 21 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శు లుగా శివశంకర్, జయరాజు, గౌరవాధ్యక్షులుగా మేకల రాజు, ఉపాధ్యక్షులు నాగన్న, చెన్నయ్య, సహాయ కార్యదర్శి ఐలు, చెన్నయ్యలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న, వ్యకాసం జిల్లా నాయకులు బాలయ్య, ఏసేపు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

గ్రామాల అభివృద్ధికి కృషి : ఎంపిపి

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలంలోని అన్ని గ్రామాలలోని సమస్యలు అన్నిటిని పరిష్కరించి గ్రామాల అభివృద్ధికై కృషి చేయడం జరుగుతుందని, బేతంచెర్ల మండలం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, ఎంపీడీవో వెంగన్న, బేతంచెర్ల మండలం తహసిల్దార్ నరేంద్ర రెడ్డి అన్నారు. స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు మాట్లాడారు. విత్తనాలను సబ్సిడీ కింద ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయ అధికారి తెలిపారు. ఎంఇఒ సోమశేఖర్ మాట్లాడుతూ మనబడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా మండలానికి నాలుగున్నర కోట్ల రూపాయలను ప్రభుత్వం ద్వారా మంజూరు కావడం జరిగిందని తెలియజేశారు. తాసిల్దార్ నరేందర్ రెడ్డి, ఎంపీడీవో వెంకన్న మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను సాధ్యమైనంత త్వరగా ఇల్లు కట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి బుగ్గన చొరవతో పాలిటెక్నిక్, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, తదితర కళాశాలలను వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అధికారి వసంత లక్ష్మి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల రైతుల పాడి పశువులను అన్ని రకాల పంటల ఉత్పత్తులను వాటికి సంబంధించిన విషయాలపై ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆదుకునే పరిస్థితి ఉంటుందని అన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ రంగస్వామి ఎంపిటిసి మునీశ్వర్ రెడ్డి, గోరిమన్ కొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు, అంబాపురం సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, గుడిపల్లి సర్పంచ్ శ్రీరాములు, బలపాలపల్లి సర్పంచ్ చిన్న మద్దమ్మ, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి

మాజీ సర్పంచి కుటుంబ సభ్యులను పరామర్శించిన బుడ్డా

ప్రజాశక్తి - వెలుగోడు

పట్టణ మాజీ సర్పంచ్ తెలుగు రామాంజనేయులు (58) మృతి చెందిన విషయం తెలుసుకున్న శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మృతుడి ఇంటికి వెళ్లి మృతుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలన్నారు. కడప కేంద్ర కారాగారంలో ఓకేసులో జీవిత ఖైదు అనుభవిస్తూ ఏప్రిల్ నెల 17వ తేదీ తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో మెరుగైన చికిత్స కోసం కడప కేంద్ర కారాగార అధికారులు కర్నూలు ప్రభుత్వ వైద్యశాల తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ కోలుకో లేక మృతి చెందాడు.

మృతి చెందిన విషయాన్ని కడప కేంద్ర కారాగార అధికారులు రామాంజనేయులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అధికారులు ప్రభుత్వా లాంఛనాలు పూర్తిచేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. గురువారం నాడు రామాంజనేయులు అంత్యక్రియలకు ఆయన అభిమానులు, మిత్రులు, బంధువులు భారీగా తరలివచ్చారు. అంత్యక్రియలను వెలుగోడు పట్టణ స్మశాన వాటికలో కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి పూర్తి చేశారు.



మృతదేహానికి నివాళ్లు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా

బయటపడిన గుహలు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండల పరిధిలోని కోరుమానుపల్లె గ్రామ సమీపంలో వెలసిన అభయ గుండం ఆంజనేయ స్వామి గుడి సమీపంలో కొండల్లో బెలుం గుహలు తరహాలో గుహలు బయటపడ్డాయి. ఆంజనేయ స్వామి వద్ద పూజలు నిర్వహించే శివస్వామి కొండవైపు వెళుతుండగా గుహలు లాంటి దారి కనిపించడంతో గ్రామస్తులకు తెలియజేయడంతో ఎంపిటిసి మెంబర్ రామకృష్ణారెడ్డి, కొండయ్య గౌడ్ పలు గ్రామాల పెద్దల అక్కడికి చేరుకొని ముందర ఉన్న బండరాలను తొలగించి గుహలు సుమారు కిలోమీటర్ పైగా ఉన్నట్లు గుర్తించారు.



భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అహోబిల లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని ప్రతాప్ థియేటర్ ఎదురుగా మాలోల లక్ష్మీ నరసింహ స్వామి కమిటీ అధ్యక్షులు లక్ష్మీబాల ఓబులేసు ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీబాల ఓబులేసు అధ్యక్షతన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు,ప్రజలు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు ఉన్నంతలో నిరుపేదలకు, అనాధలకు సహాయం చేయడం వల్ల లక్ష్మీ నరసింహా స్వామి ఆశీస్సులు ఉంటాయన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా లక్ష్మీ నరసింహా స్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.



నేడు డయల్ యువర్ ఆర్టిసి డిఎం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రయాణికుల సౌకర్యార్థము, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ నంద్యాల డిపో మేనేజర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు శు క్రవారం నంద్యాల డిపో నందు 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 'డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం' నిర్వహిం చబడునన్నారు. సమస్యలు ఉంటే నంద్యాల డిపో మేనేజ రు సెల్ నం. 9959225800కు ప్రయాణికుల తెలుపాలని పేర్కొన్నారు.

6న అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - బనగానపల్లె

ఈనెల ఆరవ తేదీన అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు బనగానపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఉమా మహేశ్వరి తెలిపారు. గురువారం పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాల యంలో సిడిపిఓ ఉమామహేశ్వరి మాట్లాడుతూ బనగానపల్లె ప్రాజెక్టు పరిధిలో కోవెలకుంట్ల 7వ సెంటర్ ఆయా పోస్టుకు ఒకరు, 8వ సెంటర్కు ఇద్దరు, పెద్దరాజుపాలెంలో ఆయా పోస్టుకు ముగ్గురు, అవుకు మండలం చెన్నంపల్లె 1వ సెంటర్ ఆయా పోస్టుకు ఇద్దరు చొప్పున దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. సోముల-3వ కేంద్రానికి, కోరుమానుపల్లె, హనుమంత గుండం ఆయా పోస్టులకు ఎవ్వరు దరఖాస్తు చేసుకోలేదని ఆమె తెలిపారు. అవుకు మండలం లింగంబోడు టీచర్ పోస్టును ఈ డబ్ల్యూఎస్కు రిజర్వేషన్ చేశారని ఈ పోస్టుకు దరఖాస్తులు రాలేదని తెలిపారు. బనగానపల్లె మండలం పాతపాడు టీచర్ పోస్టును బీసీ(సి) రిజర్వేషన్ చేశారని ఈ పోస్టుకూ దరఖాస్తులు రాలేదని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల ఆరవ తేదీన ఉదయం 10 గంటలకు నంద్యాలలోనే డిఆర్ఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సిడిపిఓ తెలిపారు. అభ్యర్థులు విద్యా అర్హత ఒరిజినల్ సర్టిఫికెట్లను, కుల ధ్రువీకరణ పత్రాలను తీసుకుని వెళ్లాలన్నారు.

సార్ వచ్చారు.. పంటలను చూసి పోయారు!

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిపై రైతన్నలు ఆగ్రహం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బదిన్న పంటలను మండలంలోని నారాయణపురం, చిన్నదేవలాపురం, జిసి పాలెం, లింగాపురం, రామాపురం, సంత జుటూరు, జి లింగాపురం గ్రామాల్లో వరి పంట నేలకొరిగింది. గురువారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి నారాయణపురం గ్రామంలో పడిపోయిన వరి పొలాలను పరిశీలించి వెళ్లారు. వ్యవసాయ శాఖ సిబ్బం దికి అకాల వర్షాలను ఎలా ఎదుర్కోవాలి పంట నష్టం రాకుండా రైతులు ఎలాంటి చర్యలు చేపట్టాలి అన్న విషయాల పైన సలహాలు సూచనలు మాత్రం ఇవ్వాలని చెప్పి వెళ్లడంపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నష్టపరిహారం చెల్లించాలని, పంటల బీమా తమకు ఉందని వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా నష్టపోయిన రైతన్నలను వరి పొలాల దగ్గరికి తీసుకువెళ్లి వారితో మాట్లాడకుండా జిల్లా అధికారి మోహన్ రావు అరకురగా చూసి పంటలను పరిశీలించి వెళ్లడం ఎంతవరకు న్యాయమని రైతులు వాపోతున్నారు.



వరి పొలాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - నందికొట్కూరు : అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి.పి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం జూపాడుబంగ్లా మండల కేంద్రంలో ఏసన్న ఇంట్లో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి వెంకటేశ్వర్లు మాట్లా డుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల అనేక పంటలు దెబ్బతిన్నాయని నష్టపోయిన రైతులందరికీ తక్షణమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, ఆర్బికే సెంటర్లలో దాన్యం కొనుగోలు చేయక ఆరబోసిన ధాన్యం కళ్ళల్లోనే తడిసిపోయిందని అన్నారు. ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. మండలంలో ఫేస్ వన్ ఫేస్ టు ద్వారా మండలంలోని మెట్ట పొలాలకు సాగునీరు అందించాలని లిఫ్ట్ ద్వారా కాలువలు పూర్తి చేసి పారుమంచాల మండలం చెరువులను నింపాలని పేర్కొన్నారు. సమగ్ర భూ సర్వే గ్రామ సభలు జరిపి రైతుల ఆమోదంతో సర్వే చేయాలని అన్నారు. నేషనల్ హైవేల167 పేరుతో రహదారులకు తీసుకుంటున్న భూములకు భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు వి ఏసన్న, కార్యదర్శి ఎం లింగన్న, సహాయ కార్యదర్శి వి. శివమణి, ఉపాధ్యక్షుడు మండల నాయకులు నాగశేషులు, నజీర్ నాగన్న, ఫరూక్, రాము, లింగస్వామి, మధుబాబు,తదితరులు పాల్గొన్నారు.

జీవాల పెంపకంలో మెలకువలు పాటించాలి

- గొర్రెల పెంపకందారుల శిక్షణా కేంద్రం ఉప సంచాలకులు డా పి.శాంతయ్య

ప్రజాశక్తి - బనగానపల్లె

గొర్రెలు, మేకల పెంపకంలో మేలైన యాజ మాన్య పద్ధతులు పాటిస్తూ సన్నజీవాల పెంపకందారులు ఆర్థికంగా లాభపడాలని ప్యాపిలి గొర్రెల పెంపకందారుల శిక్షణా కేంద్రం ఉప సంచాలకులు డాక్టర్ పి.శాంతయ్య పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పశు వైద్యశాలలో జాతీయ పశుగణ మిషన్ సౌజన్యంతో ప్యాపిలి గొర్రెల పెంపకందారుల శిక్షణా కేంద్రం వారి ఆధ్వర్యంలో బనగానపల్లె మండలంలోని సన్న జీవాల పెంపకందారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శాంతయ్య మాట్లాడుతూ స్మైల్ విశాఖపట్నం వారు రూపొందించిన శిక్షణా మాడ్యూల్ ప్రకారంగా సన్న జీవాల పెంపకంలో మెలకువలు పాటించి సమయానికి వ్యాధి నిరోధక టీకాలు, నట్టల మందులు తాపించాలని తెలిపారు. గొర్రెలు మేకల పెంపకం లో తీసుకోవలసిన జాగ్రత్తలు, మేలు జాతి గొర్రెలు మేకలను ఎలా ఎంపిక చేసుకోవాలో వివరించారు. వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ రామ సుబ్బారెడ్డి, డాక్టర్ శ్రీనివాస రెడ్డి, బనగానపల్లె పశువైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ మారుతి సకరామ్, ప్యాపిలి శిక్షణా కేంద్ర పశు వైద్యులు, బనగానపల్లె మండల పశువైద్యాధికారులు, సన్న జీవాల పెంపకందారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శాంతయ్య

శాంతి భద్రతలే ధ్యేయంగా పనిచేయాలి : డిఎస్పి

ప్రజాశక్తి - నందికొట్కూరు

శాంతిభద్రతలే పరిరక్షణే ధ్యేయంగా పోలీస్ సిబ్బంది పనిచేయాలని ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని స్థానిక పోలీస్ కార్యాలయమును ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు సందర్శించి అర్బన్ సీఐ విజయభాస్కర్, రూరల్ సుధాకర్ రెడ్డిలతో నియోజవర్గంలోని శాంతిభద్రతలపై ఆరా తీశారు. అనంతరం డిఎస్పి శ్రీనివాసరావు మాట్లా డుతూ ఆత్మకూరు డిఎస్పీగా బాధ్యతలు చేపట్టినానంతరం పలు పోలీస్ స్టేషన్లను సందర్శించి తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా గ్రామీణ, పట్టణ ప్రాంతా లలో శాంతిభద్రతలను ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత స్థానిక పోలీస్ అధికారులదేనన్నారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తమ విధుల నిర్వహణలో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్నారు. గ్రామాలలో నాటు సారా కల్తీ మద్యమం బెల్టు షాపులు నిర్వహణ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతు ందని వారు హెచ్చరించారు.

సమస్యాత్మకమైన గ్రామాలను గుర్తించి ప్రశాం తమైన వాతావరణం నెలకొల్పేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజల జీవనానికి భంగం కలిగించే వారిపై ఎలాంటి చర్యల కైనా వెనుకాడే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లో రికార్డుల నిర్వహణ , కేసుల నమోదులో ఎలాంటి పక్షపాతం చూపకుండా అందరికీ ఒకేలా న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత స్థానిక పోలీస్ అధికారిదేనన్నారు. అది గుర్తించుకొని బాధ్యతలు నిర్వహించాలని కోరారు. అర్బన్ సీఐ విజయభాస్కర్,రూరల్ సీఐ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

విత్తన షాపులు తనిఖీ

ప్రజాశక్తి - ఆత్మకూరు

మండల పరిధిలోని ఆత్మకూరు పట్టణంలో విత్తన షాపులను ఏడిఏ సి. విజయ శేఖర్ గురువారం తనిఖీ చేశారు. విత్తన అనుమతులు, వాటికీ సంబంధించిన పత్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్పి రేటు కంటే ఎక్కువ ధరకు విక్రయించినా, బిల్లు ఇవ్వకుండా విక్రయించిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మండల వ్యవసాయధికారి డి. విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.




షాపులను తనిఖీ చేస్తున్న ఏడిఏ

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - నంద్యాల

ఆల్ మేవా జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ పాషా, గౌరవాధ్యక్షులు ముహమ్మద్ అబులైస్ అధ్యక్షతన గురువారం నంద్యాల ఆల్ మేవా కార్యాల యంలో ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉమ్మడి కర్నూలు జిల్లాలలోనే అత్యధిక పాస్, జూనియర్ ఇంటర్లో ఉమ్మడి జిల్లాలలో రెండవ స్థానం దక్కించుకున్న ప్రభుత్వ మోడల్ కాలేజ్ గోస్పాడు ఉపాధ్యాయులను ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, నంద్యాల జిల్లా వారు ఘనంగా సన్మానించారు. ఖాజా హుస్సేన్, ప్రిన్సిపాల్ ప్రభుత్వ మోడల్ స్కూల్, అధ్యాపకులు మద్దులేటి, ఉదయ్ కుమార్, రామ మోహన్లకు శాలువ కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఆల్ మేవా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలలో మంచి ఫలితాలు రావడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవ, వైస్ ప్రెసిడెంట్లు నబి రసూల్, జాకీర్ హుస్సేన్, మాలిక్ మీర్జా బేగ్, మహమ్మద్ గౌస్, ఖాసిం, అమిరుద్దీన్, షఫీ ఉల్లా, మునీర్ అహ్మద్, రసూల్ పాల్గొన్నారు.



చికిత్స పొందుతూ యువకుడు మృతి

ప్రజాశక్తి - రుద్రవరం

మండల కేంద్రం రుద్రవరంలోని కుమ్మరి వీధికి చెందిన మనోహర్ (18) అనే యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఏఎస్ఐ రాంభూపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెల 18వ తేదీన మనోహర్ మోటార్ సైకిల్ పై సిరివెళ్ల వైపు నుంచి రుద్రవరం వస్తుండగా మార్గమధ్యలో ఉన్న కొండ మాయపల్లి గ్రామసమీపంలో మోటార్ సైకిల్ బోల్తా పడి తీవ్రంగా గాయపడ్డారన్నారు. అతన్ని చికిత్స నిమిత్తము కర్నూల్లోని ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అక్కడ కోలుకోలేక మృతిచెందాడన్నారు. తండ్రి వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని తనిఖీ

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల సచివాలయం- 1లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం నమోదును ఎంపీడీవో వెంకటరమణ, ఈఓఆర్డి పుల్లయ్య గురువారం తనిఖీ చేశారు. ఎంతమందికి నమోదు చేశారని డిజిటల్ అసిస్టెంట్ అశోక్, చంద్ర కుమారులను అడిగి తెలుసుకున్నారు. తప్పులు పోకుండా తగు జాగ్రత్తలు పాటించి ఆధారం నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆధార్ కార్డు నమోదు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీడీవో, ఈ ఓ ఆర్ డి

కంపుకొడుతున్న పంట కాలువలు

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని ముత్యాలపాడు గ్రామంలోని భూమానగర్ కాలనీలో చెరువు పంట కాలువలు మురికి కాలువగా మారిపోయింది. స్థానిక కాలనీ వెనుకభాగాన ఉన్న కాలువలో కాలనీలోని మురికి నీరు చేరి అలాగే నిలిచిపోయి దోమలు అధికమై కంపుకొడుతుందని కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో విషజ్వరాలు రాకముందే అధికారులు మేల్కోని చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



కంపుకొడుతుందని చూపుతున్న మహిళలు

నవ్యసింధు అకాడమీ కోచింగ్ సెంటర్పై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నందికొట్కూరు

కనీసం మౌలిక సదుపాయాలు లేకుండా నడుపుతున్న నందికొట్కూరు పట్టణంలోని నవ్య సింధు అకాడమీ ఎంసెట్, పాలీసెట్ కోచింగ్ సెంటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నాడు ఎమ్మార్వో రాజశేఖర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్కా కుమార్ మాట్లాడుతూ వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ కోచింగ్ సెంటర్లో మౌలిక వసతులు కల్పించడం లేదని అన్నారు. అమ్మాయిలకి అబ్బాయిలకి ఒకే బాత్ రూమ్ ఉండడం దారుణం అన్నారు.ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శేషాద్రి నాయుడు, అబ్దుల్లా పాల్గొన్నారు.



అర్హులందరికీ ఉపాధి కల్పించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

జాబ్ కార్డు ఉన్న వారందరికీ పని కల్పించాలని ఉపాధి సిబ్బందికి ఎంపీడీవో వెంకటరమణ ఆదేశించారు. గురువారం స్థానిక ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడారు. రోజువారి వేతనం రూ 272 పడే విధంగా పని కల్పించాలన్నారు. ఏపీఓ మద్దిలేటి పాల్గొన్నారు.